

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు బుధవారం 29 నవంబర్ 2023 www.navatelangana.com





ఉరకలెత్తిన ఉత్సాహం

- ఎరుపెక్కిన హుజూర్‌నగర్ గడ్డ
- మల్లు లక్ష్మిని గెలిపించాలి
- రోడ్‌షోలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్

నవతెలంగాణ-మఠంపల్లి/హుజూర్‌నగర్

సీపీఐ(ఎం)హుజూర్‌నగర్ అభ్యర్థి మల్లు లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచార చివరి రోజు మంగళవారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో జరిగిన పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ రోడ్ షో ఆద్యంతం ఉరకలెత్తిన ఉత్సాహంతో సాగింది. ఎర్రజెండాల రెపలతో హుజూర్‌నగర్ గడ్డ ఎరుపెక్కింది. కొత్త బస్టాండ్ నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు సాగిన బృందాకారత్ రోడ్డు షోలో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. కళాకారుల కళారూపాలతో పట్టణమంతా మారుమోగిపోయింది. అడుగడుగునా ప్రజలు బృందాకారత్ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మి లకు అభివాదం చేస్తూ ఉత్సాహం నింపారు. ప్రజలు పూలవర్షం కురిపించారు. ఎన్నికల పట్టణంలో ఎన్ని ర్యాలీలు జరిగినా సీపీఐ(ఎం) చివరి రోడ్డు షో కు మంచి స్పందన ఉందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.బృందాకారత్ హిందీలో ప్రసంగించినా ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఎర్రజెండా ముద్దుబిడ్డ మల్లులక్ష్మిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) సుత్త కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి మిగతా 7లో...

గెలుపు ఎవరిది?

- కొన్నిచోట్ల నువ్వా నేనా...
- మరికొన్ని చోట్ల త్రిముఖ పోటీ
- ప్రలోభాలకు పోటీపడుతున్న పార్టీలు
- ఓటర్ నాడీ తెలియక అభ్యర్థుల్లో టెన్షన్



నవతెలంగాణ- మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికలకు ఒక్క రోజు గడువు మిగిలింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరగనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. అభ్యర్థులు పోల్ మేనేజ్మెంట్‌కు చేసుకున్నందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చింది. కండువాలు, బ్యానర్లు, పార్టీ గుర్తులు లేకుండా అభ్యర్థులు వ్యక్తిగతంగా ఐదుగురితో కలిసి ఇంటింటికి వెళ్లి బుధవారం సాయంత్రం వరకు ప్రచారం చేసుకునే అవకాశం ఉంది. దీంతో చివరి అవకాశంగా అభ్యర్థులు ప్రతి ఓటర్‌ను కలిసి ఓటును అభ్యర్థించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాలలో ఎవరికి గెలుపు వరిస్తుంది అనే ఆసక్తి నెలకొంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొన్నిచోట్ల నువ్వా నేనా అనే రీతిలో అభ్యర్థులు పోటీ పడుతుండగా మరికొన్ని చోట్ల త్రిముఖ పోటీ నెలకొంది. ప్రచారంలో వెనకాడకుండా ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలు చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీలు పడుతున్నారు. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటుకు రూ.1000, క్వాటర్ బాటిల్ ఇస్తున్నారు. మరికొన్నిచోట్ల ఓటుకు రూ.2000 మద్యం ఇస్తున్నారు. కాంగ్రెస్ కూడా ఓటుకు వెయ్యి నుంచి మిగతా 7లో...



ప్రశాంత వాతావరణంలో ఓటేసేందుకు అన్ని ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కె జెండగే

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. మంగళవారం ఆయన డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్రతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయన విలేకరులతో సమావేశమై మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు మిగతా 7లో...

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
బుధవారం నవంబర్ 29, 2023 www.navatelangana.com

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి



● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై నికరంగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను ప్రశ్నించే గొంతులను అసెంబ్లీకి పంపాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించి అనంతరం సీపీఐ(ఎం) అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు నియామకాల కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ఫలితాలను ప్రజల కందకుండా కేసీఆర్ నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వారి మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని గాని, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని కానీ, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని గాని ప్రకటించలేదని అన్నారు. కార్మికుల పక్షాన పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు సయ్యద్ హాశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కోశాధికారి నకిరికంటి సుందరయ్య, నాయకులు పల్లె నగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సైలెంట్ పీరియడ్ ప్రారంభమైంది



కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలిస్తున్న కలెక్టర్ కర్ణన్..

అమల్లోకి వచ్చిన 144 సెక్షన్

స్థానికేతరులు నియోజకవర్గం విడిచి వెళ్లాలి

కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

శాసన సభ సాధారణ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముందు 48 గంటలు మంగళవారం నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుండి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి కర్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో రాజకీయ పార్టీలు సమావేశాలు నిర్వహించ రాదని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు లోకి వచ్చిందని, ఎవ్వరూ గుంపులుగా ఉండకూడదని అన్నారు. సైలెన్స్ పీరియడ్లో మద్యం దుకాణాలు కూడా మూసి ఉంటాయని, నవంబర్ 30 సాయంత్రం 5 గంటల వరకు, పోలింగ్ ముగిసే వరకు మద్యం దుకాణాలు, బార్లు, క్లబ్లు బంద్ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే స్థానికేతరులు నియోజకవర్గాలను విడిచివెళ్లాలని, సాధారణ ఎన్నికలలో ఎల్రక్టానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం, ఒపీనియన్ పోల్స్, లేదా ఇతర పోల్ సర్వేల ఫలితాలను ప్రదర్శించడంపై కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు ఆయన తెలిపారు. రాజకీయ ప్రకటనలు ఇవ్వకూడదని, సినిమాలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయకూడదని, వాహనాల్లో ఓటర్లను తరలిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం అని ఆయన హెచ్చరించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఉల్లంఘనలపై నగదు, మద్యం పంపిణీ ఫిర్యాదులు సి విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన..

తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి కర్ణన్ మంగళవారం పరిశీలించారు. కౌంటింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, విద్యుత్, సిసి. కెమెరాలు, మెటీరియల్, ఫర్నిచర్ ఇతర సదుపాయాలు అన్ని పూర్తి చేయాలని అన్నారు. ఏజెంట్లకు, అధికారులకు కౌంటింగ్ కేంద్రంలోని ప్రవేశించడానికి దారులు వేరువేరుగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్పిడిసిఎల్ ఎస్ఈ చంద్ర మోహన్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి. శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఈఈ తిరుపతయ్య, మున్సిపల్ కమిషనర్ కెవి రమణా చారి, పరిశ్రమల శాఖ జీఎం. కోటేశ్వర రావు ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యం కావాలా? దోపిడీ రాజ్యమా ?

● ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

పేదల పక్షాన పనిచేసే ఇందిరమ్మ రాజ్యం కావాలా ? సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న బీఆర్ఎస్ దోపిడీ రాజ్యం కావాలా అని ఖమ్మం మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. నియోజకవర్గంలోని కట్టంగూర్, రామన్నపేట మండలాల్లో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం విజయాన్ని కోరుతూ సోమవారం రాత్రి నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. ధరణిని అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం 40 నుండి 50 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకున్నారని ధ్వజమెత్తారు. రెండు పర్యాయాలు ఏలిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాయ మాటలు చెప్పి నరరూప రాక్షసుడు గా వ్యవహరించి రాష్ట్రాన్ని దోచుకు తిన్నాడని విమర్శించారు. మళ్లీ అధికారం చేజిక్కించుకునేందుకు కేవలం డబ్బును నమ్ముకుని కెసిఆర్ రాజకీయం చేస్తున్నాడని .. ఎన్నికల్లో ఓటమి భయంతో ఇప్పటికే నియోజకవర్గాలకు 50



నుండి 75 కోట్ల చొప్పున డబ్బులు పంపించాడని ఆరోపించారు. రైతుబంధు విడుదల పై ఎన్నికల నియమాలను కెసిఆర్ అల్లుడు హరీష్ రావు ఉల్లంఘించడంతో ఎన్నికల కమిషన్ రైతుబంధు నిలిపివేస్తే ఇది కాంగ్రెస్ పార్టీ ఆపిందని మరో కుట్రకు బీఆర్ఎస్ నేతలు పన్నుతున్నారన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా డిసెంబర్ 10 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, చామల శ్రీనివాస్, కట్టంగూర్ ఎంపీపీ జెల్ల ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బందికి అసౌకర్యం కలగకుండా చూడాలి



ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ శాసన సభ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ఈ నెల 30న జరగనున్న సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని పోలింగ్ స్టేషన్లో పోలింగ్ అధికారులకు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్న భోజన నిర్వాహక ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బందికి ఉదయం టిఫిన్ భోజన వసతులు సంబంధిత పాఠశాలలో గల మధ్యాహ్న భోజన నిర్వాహకులతో అక్కడే ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో కార్యదర్శులు వారికి భోజనం వసతులు అందేటట్లు ఉండగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, బల్బులు, తాగు నీటి, మరుగుదొడ్లు, బాత్ రూంలలో నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. దివ్యాంగులకు లోకేషన్స్ బట్టి ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఎంఈఓ బాలాజీ నాయక్, మండల నోడల్ ఆఫీసర్ సాంబశివ, పంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారంలో అపశృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో డీజే సౌండ్ కారణంగా గుండెపోటుతో ఓ మహిళ మృతి చెందిన ఘటన సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే కొండమల్లేపల్లి పాత ఊరుకు చెందిన గుంతోజు అమృతమ్మ(50) సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామావత్ రవీంద్ర కుమార్ నాయక్ మధ్యాహ్నం నాలుగున్నర గంటల సమయంలో కొండమల్లేపల్లి పట్టణంలో నిర్వహించిన ఎన్నికల రోడ్ షో ప్రచార కార్యక్రమంలో మహిళ పాల్గొనగా సాగర్ రోడ్‌లోని సెంట్రల్ బ్యాంక్ వద్దకు రాగానే డిజె సౌండ్ అధికంగా ఉండడంతో మహిళ ఒకసారిగా కుప్పకూలి కింద పడిపోయింది. వెంటనే అమృతమ్మను దేవరకొండ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మహిళ మృతి చెందిందని వైద్యులు చెప్పడంతో వెంటనే మృతదేహాన్ని అమృతమ్మ నివాసానికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్ నాయక్ మహిళ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడవద్దని వీరి కుటుంబంలో బీసీ బంధు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట ఎన్నికల ఇన్చార్జి గుత్త అమిత్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, కే లింగారెడ్డి, ఆర్ దసురు నాయక్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే భవిష్యత్ భద్రత

నవతెలంగాణ-చింతపల్లి

భవిష్యత్ భద్రత బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కురుమేడు కురుమేడుగేటు గొల్లపల్లి, గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు భరోసానిస్తుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, కురుమేడు ఎంపీటీసీ శ్వేత శ్రీశైలం గౌడ్ , మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షులు అండేకర్ అశోక్, అండేకర్ వెంకటేష్, కుంభం శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ నాది రమేష్, పొగాకు సోమప్ప, గోరటి మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను చట్టసభలోకి పంపించండి

నవతెలంగాణ-నార్కట్ పల్లి



ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టులను చట్టసభకు పంపించాలని వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి కోరారు. మంగళవారం మండల పరిధిలోని శేరుబావి గూడెంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి శాఖ కార్యదర్శి అలుగుబెల్లి లింగారెడ్డి దండు నాగరాజు బుల్లెత్తు సైదులు పులిపెల్లి రాఘవరెడ్డి పులిపెల్లి ఆదిరెడ్డి పులిపెల్లి చలపతి రెడ్డి అలుగుబెల్లి లింగారెడ్డి, వెలిదండ వెంకట్ రెడ్డి, నంద్యాల అంజిరెడ్డి, నంద్యాల నర్సిరెడ్డి, వీరనేని శంకరరావు, బత్తుల వెంకట్రెడ్డి, శీను పాల్గొన్నారు.

దోనూరి గెలుపునకు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మునుగోడు

సీపీఐ(ఎం) మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ.. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పేదల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితుల సమస్యలు తోపాటు మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రశ్నించే గొంతుకగా దోనూరు నర్సిరెడ్డి సుత్తి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాట యాదయ్య వేముల లింగస్వామి, యాస రాణి వీరయ్య సాగర్ల మల్లేష్ ఉన్నారు.

రేపు వేతనంతో కూడిన సెలవు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా పరిధిలోని అన్ని కర్మాగారాలు, దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులకు రేపు (గురువారం) వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని నల్లగొండ ఉప కార్మిక కమిషనర్ ఎం. రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో పాలకులను నిలదీస్తా

- సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లిసైదులు

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రజాసమస్యలపై గొంతెత్తి పోరాడే నిరుపేద అభ్యర్థి నైనా తనకు ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు.మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు.ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలో కార్మికుల, కర్షకుల,బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గళమెత్తుతారన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లవుతున్నప్పటికీ పేదల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు.దానికి ప్రధాన కారణంప్రజలు కమ్యూనిస్టు పార్టీలుఎన్నుకోకపోవడం మూలంగా పేదల బ్రతుకులు మారల్లేదన్నారు. పేదల బతుకులు మారాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థి అయిన తనను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఎన్నికలు రాగానే కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ఓట్ల కోసం అబద్దాలు ప్రచారం చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో బూర్జువా, భూస్వామ్య పార్టీలను ఓడించాలని కోరారు. అవకాశవాద విధానాలకు పాల్పడుతున్న పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు,ఆరె రామకృష్ణారెడ్డి, పట్టణ నాయకులుదాసరి శ్రీనివాస్,మరియన్న, పాపాచారి, నవీన్, రెహమాన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దు'

నవతెలంగాణ-అర్వపల్లి



కాంగ్రెస్ హామీలను ప్రజల నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ సతీమణి గాదరి కమల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.మూడోసారి కిశోర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుజ్జదీపిక యుగంధర్‌రావు, మాజీ ఎంపీపీ దావుల మనీషా, గ్రామ సర్పంచ్ భైరబోయిన సునీత రామలింగయ్య,జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, పులిచర్ల ప్రభాకర్‌యాదవ్, చిల్లంచర్లవిద్యాసాగర్, కడారి నరేష్, గోపాల్, లింగయ్య పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని కుంచమర్తి, కొమ్మాల జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో 30న జరిగే ఎన్నికల భాగంగా గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.కుంచెమర్తి గ్రామంలో ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, కొమ్మాల గ్రామంలో పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి,జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మందుల సామేల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



నవంబర్ 30న జరగబోయే తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి రోశయ్య కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా రూ.2500, రూ.500 గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయకూలీలకు రూ.12 వేలు, వరి పంటకు 500 రూపాయలు బోనస్ కల్పిస్తూ అదేవిధంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250చ.గ. ఇంటి స్థలం, యువవికాసం పథకం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత పథకం కింద రూ.4వేల పెన్షన్, రూ.10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, ఆడపడుచులకు వివాహ సమయంలో రూ.లక్ష ఇందిరమ్మ కానుక, 10 గ్రాముల బంగారం లాంటి పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం మంచి అభివృద్ధి, సంక్షేమపథకాలతో ముందుకు సాగుతుందని, తుంగతుర్తి ముద్దుబిడ్డ, స్థానికుడు, ఉద్యమ నాయకుడు, నిస్వార్థ సేవాపరుడు, అందరికి అందుబాటులో ఉండే మందుల సామేలు ను రాబోయే అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న చేయి గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

గులాబీ కంచుకోటగా తుంగతుర్తి నియోజకవర్గం

- హ్యాట్రిక్ విజయంతో పాటు క్యాబినెట్ మంత్రి పదవి ఖాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

గులాబీ కంచుకోటగా తుంగతుర్తి నియోజకవర్గం,హ్యాట్రిక్ విజయంతో పాటు క్యాబినెట్ మంత్రి పదవి ఖాయమంటున్న అభిమానులు కార్యకర్తలు.డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఇప్పటికే రెండుసార్లు ఏకధాటిగా గెలుపొంది ముచ్చటగా మూడోసారి తుంగతుర్తిగడ్డపై గులాబీజెండాను ఎగరేసి గులాబీ కంచుకోటగా



మారుస్తున్న గాదరి కిషోర్‌కుమార్‌కు మంత్రి పదవి ఖాయమని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విద్యావేత్త ...దళితుడు కావడంతో అవకాశాలు మెండుగా ఉన్నాయని ,కమ్యూనిస్టుల కంచుకోట తర్వాత కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న నియోజకవర్గాన్ని గులాబీ కోటగా మార్చిన ఘనత కిషోర్‌కుమార్‌దే అంటున్నారు.సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు కేటీఆర్,హరీష్ రావు ,జగదీష్ రెడ్డిలతో కిషోర్‌కు అత్యంత దగ్గర సంబంధాలు ఉండడం మూలంగా మంత్రి పదవి లభిస్తుందని ముక్తకంఠంతో అభిమానులంతా ఎదురు చూస్తున్నారు.ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గాదరి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం.త్వరలోనే తుంగతుర్తి నియోజకవర్గం రూపురేఖలు మారడంతో పాటు అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండడం ఖాయమని నియోజకవర్గ ప్రజల మాట.

ఎన్నికల సామగ్రి స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరే వరకు పెట్రోలింగ్

- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-తుంగతుర్తి

నేటి నుండి ఎన్నికల అనంతరం వరకు కూడా ఎక్కడ సమస్యలు రాకుండా చూడడం కూడా ముఖ్యం అని ఎస్పీ రాహుల్‌హెగ్డే ఐపీఎస్ అన్నారు.తుంగతుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఎన్నికల బందోబస్తు సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులపై సలహాలు,సూచనలు అందించారు.ఎన్నికల రోజు విధులు ప్రణాళిక ప్రకారం నిర్వర్తించాలి, స్ట్రైకింగ్ ఫోర్స్ విధులు నిర్వర్తించే సిబ్బంది ఎన్నికలు ముగిశాక ఎన్నికల సామగ్రి స్ట్రాంగ్ రూమ్ లకు చేరే వరకు విధులు నిర్వర్తించాలి అని సూచించారు.సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట డీఎస్పీలు నాగభూషణం, రవి, సీఐలు బ్రహ్మ మురారి, శివశంకర్, ఎస్సైలు, ఏఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.



ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు

నవతెలంగాణ-నూతనకల్



ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే కఠినచర్యలు తప్పవని ఎస్సై చలిగంటి నరేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోలీస్ కవాత్‌లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. నేటి నుండి 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.గ్రామాలలో ఎక్కడనైనా నలుగురు వ్యక్తులు గుమ్మికూడి గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, స్పెషల్ పోలీస్‌టీం పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి గెలుపు కిశోర్‌కుమార్‌దే

నవతెలంగాణ-మద్దిరాల



ముచ్చటగా మూడోసారి గెలుపు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌దేనని రెడ్డిగూడెం గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షులు తాందారి ప్రతాప్‌గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి గడిచిన పదేండ్లలో చేసి చూపించిన నేత కిశోర్‌కుమార్ అని అన్నారు.నియోజకవర్గ ప్రజలు కిశోర్‌కుమార్ వెంటే ఉన్నారని, భారీ మెజారిటీతో విజయం ఖాయమన్నారు.ఎవరు అడగకుండానే మద్దిరాల మండలం ఏర్పాటు చేసి మండల అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కాళేశ్వరం జలాలు తెచ్చి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కిశోర్‌కుమార్‌కే దక్కుతుందన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్‌రావు అన్నారు. మంగళవారం వారి నివాసంలో మాజీ జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మహమ్మద్ రఫీ కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కోదాడ ఎమ్మెల్యేగా ఉత్తమ్ పద్మావతిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎండి ఫయాజ్,శమీ,అబ్దుల్ బషీర్,ఖలీల్, నాసర్ పాల్గొన్నారు.

మల్లులక్ష్మీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ-గరిడేపల్లి

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలని కోరుతూ మండలకేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో వరి నాటేస్తున్న కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండలకార్యదర్శి ఎస్.కె.యాకుబ్ మాట్లాడుతూ అవినీతికర కాంగ్రెస్‌ను, అవకాశవాద బీఆర్ఎస్‌లను ఓడించి ప్రజలకోసం పనిచేసే మల్లు లక్ష్మీని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో హుస్సేన్, సాలమ్మ, ఫాతిమా, మరియమ్మ, నాగమణి, సైదమ్మ,వెంకటమ్మ పాల్గొన్నారు.



నిస్వార్థంగా సేవలందించా

నవతెలంగాణ-కోదాడరూరల్



నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నిస్వార్థంగా ప్రజలందరికీ సేవలు అందించానని, జరగబోవు ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటేసి మరోసారి బలహీనవర్గాల బిడ్డగా తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు.మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.18 ఏండ్లుగా అనేక సామాజిక,రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ గెలిచినా ఓడిన పదవులతో సంబంధం లేకుండా ప్రజా సేవే లక్ష్యంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు పదేండ్లుగా ప్రజలకు దూరంగా ఉంటూ ఎన్నికలప్పుడే ప్రజలు, నాయకులు గుర్తొచ్చి అక్రమంగా సంపాదించిన డబ్బును వెదజల్లి నాయకులను, ఓటర్లను కొనుగోలు చేసి గెలవాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు.డబ్బుతో కాకుండా ప్రజాబలంతో ఎదుర్కొం దామని, అందుకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చందర్‌రావు లా మాదిరిగా ఆర్థికంగా అక్రమంగా సంపాదించిన ఆస్తులు తనకు లేవన్నారు.మీకు సేవ చేసే బలహీనవర్గాల బిడ్డగా తనను మరో మారు ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.

ఐదుగురు సీఎంల వద్ద పనిచేశా

● ప్రచారంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదుగురు సీఎంల వద్ద పనిచేశానని తనకు రాజకీయ అనుభవం ఉన్నదని



ఈసారి ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం కిష్టాపురం పట్టణంలోని మెయిన్ బజార్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994లో 2004లో 2009లో ఎమ్మెల్యేగా పని చేశానని ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలలో తను ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్టు తెలిపారు. తన హయాంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి, రవీంద్ర భారతి, సుందరయ్య పార్కు, బోటింగ్, ఈఎస్ఐ ఆస్పత్రి, అధునతన గ్రంథాలయం, అలగడప, భీమారం బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు. దామరచర్ల మండలంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయించినట్టు చెప్పారు. తనను గెలిపిస్తే అసెంబ్లీలో ముందు సీట్లో కూర్చొని ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. అన్ని రంగాల్లో తనకు పూర్తి అవగాహన ఉందని మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారుల తో సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అసెంబ్లీ వేదికగా పోరాడే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, పరశు రాములు మంగారెడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించండి

● సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని గతంలో పరిపాలించిన పాలకులు అభివృద్ధిని మరిచిపోయి ప్రజల జీవన విధానాల, ఆరోగ్యం, విద్య, వైద్యం మీద కనీస దృష్టి లేకుండా మొద్దు నిద్రలో ఉండి నియోజకవర్గ అభివృద్ధిని మర్చిపోయారని, సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి కొండమడుగు నరసింహ కోరారు. మంగళ వారం మండలంలోని వడపర్తి, అనాజిపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గాన్ని పాలకులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, విద్యకు, వైద్యానికి, ఉపాధికి ఆమడ దూరంలో నియోజకవర్గాన్ని ఉంచారని నియోజకవర్గ ప్రజలు చిన్న వైద్యానికి హైదరాబాదు లాంటి మహానగరాలకు వెళ్ళాల్సి వస్తోందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఉన్నత చదువులు చదవాలని ఆసక్తి కలిగిన విద్యార్థులు మధ్యలోనే విద్యను ఆపేసి కూలి పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. భువనగిరి నియోజకవర్గ ప్రజలు నిరంతరం ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలను బలపరిచే విధంగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ



సభ్యులు ఎదునూరి మల్లేశం , మండల కమిటీ సభ్యులు మైసయ్య , స్వామి, కిషన్, అంజయ్య, పరమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పోటాపోటీ ప్రచారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలో, నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లోనూ మంగళవారం ప్రచారానికి చివరిరోజు కావడంతో కాంగ్రెస్,బీఆర్ఎస్‌ల ఎమ్మెల్యే అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పట్టణం,గ్రామాలలోనూ ప్రజలను





వ్యక్తిగతంగా కలుస్తూ ఓట్లు తమకు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు.ఎన్నికల మేనిఫెస్టోతో పాటు సొంతంగా కూడా ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీలిస్తూ తమకే ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ, వివిధ కులసంఘాలతో సమావేశాలు నిర్వహించి తమను ఎన్నుకున్నట్టయితే చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్యులను ఉద్దేశించి మాట్లాడారు.వాళ్ల సమస్యల పరిష్కరిస్తానని, గతంలో తాను ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని వివరించుకుంటూ ఈసారి కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నర్సింహారావు, గజ్జి ప్రభాకర్‌రావు, విద్యాసాగర్, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టిఅనంతరాములు, గెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులను అసెంబ్లీకి పంపండి

● సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రజల పక్షాన ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను సీపీఐ(ఎం) అభ్యర్థులని గెలిపించాలని ఆ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం నాగార్జున డిగ్రీ కళాశాల వాకర్స్‌ని కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగానే నల్లగొండకు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎత్తిపోతల ద్వారా సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గాన్ని పూర్తి చేయడానికి నిధులు కేటాయించడంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని ఆరోపించారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఐదు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి జిల్లా వ్యాప్త సమస్యలను గుర్తించి ప్రభుత్వాలకు నివేదించి నిధులు మంజూరు అయ్యేలా అనేక ధర్నాలు పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటాలు చేసే సిపిఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి. సలీం,



జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, నలగొండ, తిప్పర్తి మండల కార్యదర్శి లు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, గంజి నాగరాజు, కొట్ల అశోక్ రెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించండి

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

నియోజకవర్గంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగాలంటే మరొకసారి కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చండూరులో ఏర్పాటు చేసిన రోడ్డుషోలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో 2018కి ముందు నియోజకవర్గం ఎట్లుండే ఇప్పుడు ఎట్లుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. మీరిచ్చే తీర్పు పైనే ఈ ప్రాంత అభివృద్ధి ఆధారపడిందని ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. ఉపఎన్నిక తర్వాత నియోజకవర్గంలో రూ. 570 కోట్లు, చండూరు మున్సిపాలిటీకి రూ. 40 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చండూరు ప్రజల రెవిన్యూ డివిజన్ కలను నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. మళ్ళీ గెలిపిస్తే చండూరులో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ఎంపీపీ పల్లె కల్యాణి రవి కుమార్, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, అన్నెపర్తి శేఖర్, కొంరెడ్డి యాదయ్య, బొమ్మరబోయిన వెంకన్న, బూతరాజు దశరథ, బోయపల్లి రాజు, పెండం ధనంజయ తదితరులు పాల్గొన్నారు.



ఒక్క అవకాశం ఇవ్వండి

● సీపీఐ(ఎం) మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

ప్రజా సమస్యలపై పోరాడడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని, మునుగోడు గడ్డ అంటేనే కమ్యూనిస్టుల అడ్డగా మళ్ళీ చరిత్రను పునరావతం చేసే విధంగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మునుగోడు నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చల్మెడ, కోతులారం, పలివెల, కిష్టాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ప్రస్తుత ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైందని, కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రసంగాలు ఇస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కమ్యూనిస్టులు నడుం బిగించి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారతాయని ఆశించిన పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దళిత ముఖ్యమంత్రి , మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ వంటి పథకాలను ఆశ చూపి పేద ప్రజలను నిట్టున ముంచారని ధ్వజమెత్తారు. గత పది సంవత్సరాలుగా పేద ప్రజల



సంక్షేమం కోసం కేటాయించిన నిధులను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించకుండా దళిత బంధు పథకం ఆశ చూపి మరోసారి పేద ప్రజలను మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పెద్ద కుట్ర కు తెరలేపిందని అన్నారు. అధికారం కోసం ఆరాటపడుతున్న పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి అయితగోని విజయ్, వెల్మకన్నె ఎంపిటిసి చాపల మారయ్య ఉన్నారు.

గుట్ట మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన గొంగిడి సునీత

● **భారీ రోడ్ షోతో ప్రచారం చేపట్టిన మహేందర్ రెడ్డి**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి దక్కుతుందని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం పట్టణ పరిధిలోని గుండ్లపల్లి యాదగిరిగుట్ట యాదగిరి పల్లిలో ఆయన ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు.మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి పాత గుండ్ల పల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. పట్టణం లోని మౌళిక సదుపాయాలతో పాటు అన్ని గల్లీలో సిసి రోడ్లు,ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేశారన్నారు.పాతగుట్ట రోడ్డు నుండి పాదల వరకు వెళ్లే రోడ్డు కు కూడా ఇప్పటికే రెండు కోట్లు మంజూరయ్యాయని ఎన్నికల తర్వాత పనులు ప్రారంభమవుతాయి అన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి ఈ ప్రాంతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపిస్తే ఒక్క పైసా నిధులు తేలేదని విమర్శించారు. కనీసం ప్రజల బాధలు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు.ప్రస్తుతం పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు,ఎంపీ గురుశిష్యులని ఆయనకు ముఖం లేక ఆయన శిష్యుని ఇక్కడ పోటీ చేయిస్తున్నాడని విమర్శించారు .కాంగ్రెస్‌కు ఓటు వేస్తే పదేండ్లు వెనక్కి పోవడం ఖాయమన్నారు. ప్రస్తుతం పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి పై 4 కబ్జా కేసులు ఉన్నాయన్నారు. ఇప్పటికే మాసాయిపేట గుట్టలో కతమయ్యాయని, ఇప్పుడు చల్లూరు గుట్టలపై ఆయన పడ్డాడని దుయ్యబట్టారు. పొరపాటున ఆయన గెలిస్తే యాదగిరిగుట్టను కూడా కట్టకట్టి సాప్ చేస్తాడని అన్నారు. అటువంటి వ్యక్తుల్ని దగ్గరికి రానివ్వొద్దన్నారు.ఆయన 30 రూపాయల క్యాన్ ఇవ్వచ్చు కానీ కేసీఆర్ మిషన్ భగీరథ జలాలు ఇచ్చాడని తెలిపారు .ఆలేరు ప్రజలు ఆలోచన చేయాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మురికి కాలువలో వేసినట్లే అన్నారు.తాము పదేళ్లుగా



ఎమ్మెల్యేగా ఉన్నామని మంచి కి చెడుకు అందరికీ అండగా ఉన్నామని తాను తన భార్య ఎమ్మెల్యే సునీత ఆలేరు ప్రజలకు సేవ చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ముసలిపార్టి అయిందని విమర్శించారు .కేసీఆర్ యాదగిరిగుట్ట ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాడని 80 శాతం పనులు అయ్యాయని మరో 20శాతం పనులు మిగులు ఉన్నాయని మళ్లీ కేసీఆర్ వస్తేనే ఆ పనులు అవుతాయని లేకుంటే యాదాద్రి అభివృద్ధి మొత్తం ఆగిపోతుందని మేధావులు మహిళలు యువకులు ఆలోచించి యాదాద్రి అభివృద్ధి కావాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కావాలంటే ఇక్కడ సునీతమ్మ ఎమ్మెల్యే కావాలని ఆమె అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ మేడమైన కాటమరాజు,కౌన్సిలర్లు గౌలికార్ అరుణ, బూడిద సురేందర్ ,తాళ్లపల్లి నాగరాజు ,ఆవుల మమత ,బిఆర్ఎస్ నాయకులు ఆరే యాదగిరి , పెలిమెల్లి శ్రీధర్ ,ఆవుల సాయి ముఖ్యర్ల సతీష్ ,పేరబోయిన సత్యనారాయణ ,కంబాల మల్లేష్ ,ఆరే శ్రీధర్ ,ముఖ్యర్లఅండాలు ,గొర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అండ గులాబీ జెండా

● **బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్,చివ్వెంల

సూర్యాపేటలో అమాయకులను కేసులపాలు చేసిన రాజ్యం దామోదర్‌రెడ్డిది గత పాలన అయితే ..గోదావరి జలాలను తెస్తామని తెచ్చి జాలు పట్టేంత వరకు తీసుకువచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని, అందరికీ అండ గులాబీజెండా అని బీఆర్ఎస్ సూర్యాపేటఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని యండ్లపల్లి, హనుమాతండా, టేకుమట్ల, చివ్వెంల మండలంలోని బీబీగూడెం, దురాజ్‌పల్లి,దాసాయిగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు..కారు గుర్తుకు ఓటు వేస్తే ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తే,కాంగ్రెస్‌కు వేసే ఓటుతో చీకట్లు వస్తాయన్నారు.పదేండ్ల దామోదర్‌రెడ్డి పాలనలో సూర్యాపేట ఆగమైందన్నారు.ఆరుసార్లు అవకాశమిస్తే పనులు చేయనోళ్లు ఇప్పుడు చేస్తారా అని ప్రశ్నించారు.అత్తా కోడళ్ళ మధ్య పంచాయితీ పెట్టిన పాపం కాంగ్రెస్‌దేనన్నారు.మూసీ గేటుకు రంధ్రం పడి నీరు వృథాగా పోయి పొలాలు ఎండిపోతుంటే రిపేర్ చేయాలనే సోయి కూడా ఆ నాడు దామోదర్‌రెడ్డికి లేదన్నారు.ఎదల కడుపుచూసే నాయకుడు కేసీఆర్ అన్న మంత్రి,కాంగ్రెస్‌కు ఓటేస్తేకరెంట్ కాటుకలుస్తది, రైతు జీవితం ఆగమైతదన్నారు.జగదీశ్‌రెడ్డి ఏం చేసిండన్న దామోదర్‌రెడ్డి? జగదీశ్‌రెడ్డి వచ్చాకే, నాలుగు గంటల కరెంటు మూసీ మురికి నీరు పోయి స్వచ్ఛమైన తాగునీరు, కల్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతు బీమా,కేసీఆర్ కిట్ వచ్చాయని తెలిపారు.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, కౌన్సిలర్ రవి, భాష, రామగిరి నగేష్, రాజు, సుంకరబోయినశ్రీను,రాజేష్,హెచ్ఆర్.నాయక్ పాల్గొన్నారు.



పదేండ్ల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వండి

సూర్యాపేట : సూర్యాపేట నియోజకవర్గంలో గడిచిన పదేండ్ల కాలంలో నేను చేసిన అభివృద్ధిని చూసి ప్రోత్సాహం ఇవ్వండని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. రాబోయే నా గెలుపు యువతది.. మహిళది.. సూర్యా పేట ప్రజలదే అన్నారు.సూర్యాపేట ను ప్రపంచ స్థాయి పట్టణంగా తయారు చేయాలనేదే నా కల అని చెప్పారు. నేను పులిని కాదు.. సింహాన్ని కాదు, ప్రజలకు సేవ చేసే సేవకుడిని మాత్రమే అన్నారు.నల్లచెరువును నక్లేస్ రోడ్డు చేసి సుందరమయం చేస్తా అన్నారు.రాబోయే రెండు మూడు ఏళ్లలోమూసీ ను త్రాగు నీటి ప్రాజెక్ట్ చేస్తానని తెలిపారు. ఆశీర్వదించండి ఓటు వేసిన వారు గర్వపడేలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

మీరేసిన ఓటుతోనే పోచంపల్లి అభివృద్ధి

● **అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి**

● **బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి**

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మీరు వేసిన ఓటుతోనే.10 సంవత్సరాల కాలంలో పోచంపల్లి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశామని భువనగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు మంగళవారం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నేతాజీ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఆయన మాట్లాడారు. మీరు వేసిన ఓటుతోనే పదేళ్లతో పోచంపల్లి పురపాలక కేంద్రం గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి నోచుకున్నాయన్నారు. గత పాలకులు చేయలేని అభివృద్ధిని ఈ ప్రాంతాన్ని ఎంతో



అభివృద్ధి చేశామన్నారు. గతంలో పోచంపల్లి ఏ విధంగా ఉన్నది, ఇప్పుడు ఎంత అభివృద్ధి చెందిందో ఆలోచించాలన్నారు. పోచంపల్లి అన్ని వార్డుల్లోనూ సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,మంచినీటి సౌకర్యాన్ని కల్పించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డంగా 24 గంటల కరెంటు తో పాటు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు చేనేత కార్మికులు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలవుతలేవన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపి ంచాలని ఓటర్ మహాసియులను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పైల వనిత.ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి తడక రమేష్ రావుల శేఖర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి మున్సిపల్ పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

● **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

నవతెలంగాణ-వలిగొండరూరల్

ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశమివ్వండి అభివృద్ధి అంటే ఏంటో, తానేంటో చూపిస్తాని కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాగారం, కమ్మ గూడెం గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ కు 70 నుంచి 80 సీట్లు వస్తాయని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు.తెలంగాణ వస్తే తమకు కొలువులు వస్తాయని నిరుద్యోగ యువత ఆశించారని,



రాష్ట్రంలో నిరంకుశ పాలనకు చమర గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి నిమిషం అమూల్యమైనదని



నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కసుబ శ్రీనివాసరావు, స్థానిక ఎంపీపీ నూతి రమేష్ రాజ్, సర్పంచ్ తీగల కృష్ణయ్య, ఎంపిటిసి బెలిదె సునీత నాగేశ్వర్, బడుగు సత్తయ్య, కందాల రామకృష్ణారెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుపాశం సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు విజయ్ కుమార్, బర్ల నరసింహ, పాలకూర్ల మైసయ్య, బిఎస్ఆర్ శ్రీనివాస్,గొళ్ల యాదయ్య,రేఖ ధనంజి,బర్ల జగదీశ్వర్,పాలేర్ల వెంకటయ్య, బొడిగె శంకరయ్య,రావుల ప్రభాకర్, రాచకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

● **ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జచిన్నవెంకులు**

నవతెలంగాణ-కేతేపల్లి



నిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నిజాయితీపరులైన సీపీఐ(ఎం) అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు కోరారు. కేతేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం హమాలి కార్మికుల దగ్గర ప్రచారం చేస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వారి అమూల్యమైన ఓటును వేయాలని కోరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఓటర్లను డబ్బుతో ప్రలోభ పెడుతున్నారని చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లోర్డు మారయ్య పలువురు నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను ఆదరించండి

● **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు**

నవతెలంగాణ-మిర్యాలగూడ

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించి నిరుపేదల అభివృద్ధికి బంగారు బాటలు వేసిన బీఆర్ఎస్ పార్టీని మహిళలు మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి రాజీవ్‌చౌక్ వరకు వేలాది మంది మహిళలతో నిర్వహించిన భారీ ర్యాలిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పాల్గొని ఆయన మాట్లాడారు. 2018 నుంచి 2028 వరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ.2750 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.మిర్యాలగూడ పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూ. 10కోట్లతో కేసీఆర్ కళావేదిక నిర్మాణం చేశామని వివరించారు. రూ. 18కోట్లతో నల్లగొండ రోడ్డు విస్తరణ చేపట్టి



సెంట్రల్ లైటింగ్‌తోపాటు ఇరువైపులా డ్రైనే జీలను నిర్మించడం జరిగిం దన్నారు. రూ.180 కోట్లతో ఈదులగూడ నుంచి రైల్వే బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మరోసారి గెలిపిస్తే అసరా పింఛన్లు రూ.5016కు, దివ్యాంగుల పింఛన్లు రూ.6018కు పెంచుతామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణ నల్లమోతు జయ, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మీభార్గవ్, ఆర్యవైశ్య రాష్ట్ర మహిళా విభాగం నాయ కులు రాయపూడి భవాని, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, ధూలిపాల కళావతి, రవి, అహ్మద్ చావూష్ ఉన్నారు.


కాంగ్రెస్‌ను ఓడించండి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఎన్నికల్లో కాంగ్రెస్ వారు చేస్తున్న మోసపుమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు.తుంగతుర్తి ప్రాంతం తెలంగాణ ఏర్పాటు కాక ముందు ఎలా ఉందో తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎలా ఉందో ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనించాలని కోరారు. గతంలో తుంగతుర్తి నియోజకవర్గం ఎడారిగా ఉండి సాగు తాగునీరు లేక రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే వారన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ట్ నాయకులు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని, వీరి అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు.సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదవాళ్లకు అండగా నిలిచారని చెప్పారు. మూడోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ఈ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని చెప్పారు.ఈ సందర్భంగా ప్రజలు వీరతిలకం దిద్ది, మహిళలు మంగళహారతులతో, బోనాలతో, కోలాటాలతో, డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు.

c m y k



ఎన్నికల వరుసలు..!

నవతెలంగాణ-బొమ్మలరామారం

చిచ్చా బాగున్నావా..... మావా ఎక్కడ పోతున్నవ్... ఓ అక్కా నీ బిడ్డ మంచిగ చదువుతుండా..మొన్న వడ్లు ఎన్ని పండినాయి...తాత ప్రాణం బాగుందా...ఇలా రకరకాల పలకరింపులలో గ్రామాలు పులకరిస్తున్నాయి. ఎప్పుడు కోడి కూతతో లేచీ ఊరు కాస్తా ఈ మధ్య కొత్త కొత్త నాయకుల పలకరింపులతోనే నిద్ర లేస్తుండడం విశేషం. ఉదయం లేవగానే కొత్త కొత్త మనుషులు.కొత్త వరుసలతో పలకరించుటంతో జనం ఉబ్బి తబ్బిపోతున్నారు. కొందరు ఇదేంరా బాబు ఎన్నడూ లేని వీడు వరుస కలుపుతున్నాడంటూ లోలోనే గొనుగుతున్నారు. ఓటర్లకు దగ్గరయ్యేందుకు వివిధ పార్టీల నాయకులు వరుసలు కలిపేస్తూ జనాలను మచ్చిక చుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.కాగా కొందరు వీరి జిమ్మికులు మకు తెలుసులే అంటున్నారు.

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35ఏండ్ల నుండి వివిధ వృత్తి దారుల సమస్యలపై,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి రాలేదన్నారు. కేవలం డబ్బులు వెదజల్లి గెలిచి మరిన్ని డబ్బులు సంపాదించుకోవడానికి వచ్చారని పేర్కొన్నారు. విపరీతమైన డబ్బుల్ని ఖర్చు చేస్తూ, మద్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న మూడు పార్టీల అభ్యర్థులు గెలిచిన ఓడినా ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. ఈ ఎన్నికల్లో నిరంతరం ప్రజలకు



అందుబాటులో ఉండే సిపిఐ(ఎం) అభ్యర్థి తనకి అవకాశం కల్పించాలని కోరారు. ఈ క్రార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, , మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యుడు కొండే కిష్టయ్య, శాఖ కార్యదర్శి గూడూర్ వెంకట నరసింహారెడ్డి, మంగ బాలయ్య, పోలేపల్లి ఉప్పలయ్య, కాటేపల్లి వెంకటేశం, పోలేపల్లి పెద్ద స్వామి, రాములు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలందాయి

గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయని, బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం రోడ్ షో నిర్వహించారు.బస్టాండ్ వద్ద కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చేసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీపై , అక్కసుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు విమర్శిస్తు, ఎక్కడ లేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనపై ఉన్న నమ్మకంతో ,మూడో సారీ ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపిక చేశారని ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ పోరెడ్డి.శ్రీనివాస్, గ్రంథాలయాల డైరెక్టర్, ఆడేపు. బాలస్వామి,ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి.శంకరయ్య, ఆలేరు బి ర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట.మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు జూకంటి.రవీందర్, జూకంటి. శంకర్, వార్డు కౌన్సిలర్ లు, జూకంటి. శ్రీకాంత్, రాయపురం, నరసింహులు, బేతి. రాములు, ఆలేరు మాజీ సర్పంచులు చింతకింది మురళి, దాసి సంతోష్, మార్కెట్ డైరెక్టర్,పత్తి.వెంకటేష్,మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ సీసా. రాజేష్, కొలుపుల. హరినాథ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల.సంపత్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడుపూల శ్రవణ్,మాడిశెట్టి. హేమేందర్పట్టణ మహిళా అధ్యక్షురలుసీసా. మహేశ్వరీ, మహేంద్ర యూవసేన అధ్యక్షులు జుకంటి.వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళలు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఓటేసేందుకు అన్ని ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి...

అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ ఈరోజుతో పూర్తి అవుతుందని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ ఓటరు సౌకర్యం కోసం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఓటు వేసేందుకు వచ్చే వారు తమ వెంట 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి రెండవ విడుత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రేపు ఉదయం పోలింగ్ సిబ్బంది అందరూ సంబంధిత డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో రిపోర్టు చేస్తారని తెలిపారు. భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో, ఆలేరు సంబంధించి ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగుకు 72 గంటల ముందు నిఘాను పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ సందర్భంగా ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ రోజు పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వర్తిస్తుందని, 144 సెక్షన్ ఈరోజు సాయంత్రం నుండి వర్తిస్తుందని తెలిపారు. డిసెంబరు 3 న భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర పోలీసు బందోబస్తు వివరిస్తూ ఈ రోజు సాయంత్రం 5 గంటల నుండి లిక్కర్ అమ్మకాలపై నిషేధం ఉందని, అలాగే ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయరాదని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సివిజిల్, 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తు సంబంధించి అన్ని టీములు యాక్టివ్ గా ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో క్విక్ రెస్పాన్స్ టీము పనిచేస్తుందని, ఐదు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో, 200 మీటర్ల పరిధిలో నిబంధనల ప్రకారం భద్రతా చర్యలు ఉంటాయని, ఇప్పటి వరకు 11 కోట్ల 73 లక్షల విలువ గల లిక్కర్, నగదు, గంజాయి, బహుమతులకు సంబంధించినవి జప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 1291 మందిని బైండోవర్ చేసినట్టు తెలిపారు. ఇవిఎం యంత్రాలు కౌంటింగ్ తరువాత గోదాముకు వెళ్లేంత వరకు వంద శాతం పూర్తి బందోబస్తు ఉంటుందని తెలిపారు . 9 అబ్జర్వేషన్ టీములు మఫ్టీలో పని చేస్తున్నాయని, జిల్లా లోని మొత్తం 812 పోలింగ్ కేంద్రాలలో సెక్యూరిటీ ప్లాన్ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించి సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టరు ఏ భాస్కరరావు పాల్గొన్నారు.

ఇస్త్రీ చేస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ..

నవతెలంగాణ-బొమ్మలరామారం



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత గెలుపు కోసంమంగళవారం మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓ లాండ్రీ దుకాణం వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు.కాసేపు ఇస్త్రీ చేసి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, మండల కోఆప్షన్ మహమ్మద్ అదిల్, సోషల్ మీడియా కన్వీనర్ కొంద్ర సాయికుమార్,నాయకులు సందగల్ల నరేష్, సతీష్ ముదిరాజ్, అనిల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరే డ్డి శ్రీనివాస ఆధ్వర్యంలో ఆలేరు మున్సిపాలిటీ 1వ వార్డు లో కెసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులు అయ్యి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి మద్ధతు తెలియజేస్తూ టిఆర్ఎస్ పార్టీలో యువకులు చేరారు. బిక్షల.లక్ష్మణ్, పాకాల. రాజు, రొడ్డ. శ్రీను,తాంద్ర. నరేష్, కాత.దేవేందర్,దండెం.సాయి బాబా,పాకాల. విఘ్నేష్,పరుష. వంశీ,కొంపల్లి. ప్రవీణ్, రొడ్డా .సాయి కిరణ్, రొడ్డా.శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ అధ్యక్షుడు కటకం. మల్లేష్, సరబు. సంతోష్,ఏలుగల. వంశీ,బోట్ల. రంజిత్,కటకం. శివ,జంగ.సుకృత్, మహమూద్ పాల్గొన్నారు.

పోరాడే ఎర్రజెండాను అసెంబ్లీకి పంపండి

నవతెలంగాణ-రామన్నపేట

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టు పార్టీ, ఎర్ర జెండా నాయకులు నకిరేకల్ నియోజకవర్గం సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన వెంకులు కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ కోరారు. మంగళవారం మండలంలోని నీర్నేముల గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం కార్మిక, కర్షక పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలే ఎజెండాగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని అసెంబ్లీకి పంపించి ప్రశ్నించే గొంతుకకు తోడవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు నాగటి మహేష్, గ్రామశాఖ నాయకులు నేమనంది లింగయ్య, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, బోయిని రామచంద్రం, ఆవుల సత్తయ్య, బల్లెం సత్తయ్య, ఏభూషి సాయిలు, నాగటి లింగయ్య, మానుపాటి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి సునీతను గెలిపించాలి

బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు

నవతెలంగాణ-రాజాపేట

రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి రావాలని ఆలేరు అభివృద్ధికి కృషి చేస్తున్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు తుంగబాలు కోరారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పల్లె సంతోష్, కటకంవెంకటేష్, కొండం రాజు, పల్లెప్రవీణ్, కటకంస్వామి, రామిళ్లనరేందర్,గుర్రంసిదిరములు, కటకంవేంకటేష్, పులినవీన్, తుంగఅక్షయ్,డోంకిని మహేందర్,కనకరాజు, కరుణాకర్, సిద్ధిరములు, నరేష్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని బసంతపురం గ్రామంలో మంగళ వారం గొంగిడి యువసేన అధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రేగు సిద్దులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్ర గోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ బిల్లకుదురురు రాజు, ఎర్ర గోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్ గుంటి, రాజయ్యసిరి రంగ మహేష్ గజ్జల రాజు కోయ బాలరాజు చింతల కోటయ్య గుర్రం బాబు పాల్గొన్నారు.

హోటల్స్, బేకరీలపై దాడులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని పలు హోటల్స్, బేకరీల పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం .సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా దాడులు జరిపారు. హోటల్స్‌లో అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు .ఈ కార్యక్రమంలోో హెచ్ ఈ ఓ ఇస్తారి, శివ, బక్కమ్మ పాల్గొన్నారు.

గెలుపు ఎవరిది?

మొదటిపేజీ తరువాయి...

2వేలవరకు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. కొన్నిచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు కూడా డబ్బు, మద్యం పంపిణీ షురూ చేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థులు ప్రజల విశ్వాసాన్ని నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. బీజేపీ, అభ్యర్థుల సైతం కొన్నిచోట్ల డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తుంది.

నల్గొండ జిల్లాలో...జిల్లాలోని ఆరు నియోజకవర్గాలు ఉండగా కొన్ని నియోజకవర్గాల్లో నువ్వా నేనా అని పోటీ పడుతున్నారు. మరికొన్ని నియోజకవర్గాల్లో ప్రధానంగా త్రిముఖ పోటీ నెలకొంది. నల్గొండలో బీఆర్ఎస్,కాంగ్రెస్ , సీపీఐ(ఎం) అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ ఉంది. ఇక్కడ నుంచి ఫార్వర్డ్ బ్లాక్ నుండి పోటీ చేస్తున్న పిల్లిరామ్ రాజు యాదవ్ పోటీ పడుతుండగా అధికార బీఆర్ఎస్ఓట్లు చిలే అవకాశం కల్పిస్తుంది. బీజేపీ అభ్యర్థి మాధగోని శ్రీనివాస్ గౌడ్ తన సాంప్రదాయ ఓటు బ్యాంకు ను సాధించుకోలేని పరిస్థితి ఉంది. చీలిక ఓట్లు కాంగ్రెస్ , బీఆర్ఎస్ గెలు పోటులపై ప్రభావం చూపనుంది. నాగార్జునసాగర్‌లో ఇద్దరి మధ్య ప్రధాన పోటీ నెలకొంది కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జై వీరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి భగత్ కుమార్ మధ్య పోటీ ఉంది.జైవీ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ లీడర్ జానారెడ్డి కొడుకు కావడంతో ఆయన చరిస్మా కచ్చితంగా గెలిపిస్తుందన్న ధీమాలో ఉన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ,అభివృద్ధి తనకు గెలిపిస్తాయని నమ్మకంతో ధీమాలో భగత్ ఉన్నారు.

ఈ స్థానాల్లో త్రిముఖ పోటీ

మిర్యాలగూడ, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. మిర్యాలగూడలో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మూడు పర్యాయలుగా ఎమ్మెల్యేగా పనిచేయడం సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండడంతో గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కరరావు రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. రాజకీయ అనుభవంతో పాటు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు తనకు గెలిపిస్తాయని నమ్మకంతో ఉన్నారు. దీనితోడు ఓటరులను ప్రలోభాలు పెట్టడంలో ముందంజలో ఉన్నారు. కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థి లక్ష్మారెడ్డి చేసిన సేవ కార్యక్రమాలు గెలిపిస్తాయని ధీమాలో ఉన్నారు. అందులో భాగంగానే ఇప్పటివరకు కాంగ్రెస్ అగ్ర నేతలు ఇక్కడ ప్రచారం చేయకపోవడంతో కింది స్థాయి క్యాడర్లో కొంత అసంతృప్తి ఉంది. నకిరేకల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా ఇక్కడ నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి పోటీలో ఉండగా త్రిముఖ పోటీ నెలకొంది. కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్న ఆ నియోజకవర్గంలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో కమ్యూనిస్టు పార్టీకి ఓటు బ్యాంకు ఉంది. దీంతో ప్రధాన పోటీదారుల గెలుపోటుములపై సీపీఐ(ఎం) ప్రభావం చూపే అవకాశం కనిపిస్తుంది.మునుగోడు లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున రాజగోపాల్ రెడ్డి బిఆర్ఎస్ తరపున కుసుగుంట్ల ప్రభాకర్ రెడ్డి, బిజెపి తరపున చలమల్ల కృష్ణారెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఉప ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్ల తనను గెలిపిస్తారని ప్రభాకర్ రెడ్డి ధీమాలో ఉండగా ప్రభుత్వ వ్యతిరేకత, గతంలో ఓడిపోయిన సానుభూతి తన కలిసి వస్తుందని రాజగోపాల్ రెడ్డి భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేసిన తనను చివరి వరకు ఉపయోగించుకొని టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసిందని ఆ సానుభూతి తనకు కలిసి వస్తుందని బీజేపీఅభ్యర్థి కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దేవరకొండలో బీఆర్ఎస్ తరపున రవీంద్ర కుమార్, కాంగ్రెస్ తరపున బాలు నాయక్ బీజేపీ తరపున లాలు నాయక్ పోటీ పడుతున్నారు. నియోజవర్గ అభివృద్ధి సంక్షేమం తనకు కలిసి వస్తుందని రవీంద్ర కుమార్ ధీమాలో లో ఉండగా ప్రభుత్వ వ్యతిరేకత గత ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి తన కలిసి వస్తుందని బాలు నాయక్ ధీమాలో ఉన్నారు. .

సూర్యాపేట జిల్లాలో..జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉండగా రెండు చోట్ల ద్విముఖం, మరో రెండు చోట్ల త్రిముఖ పోటీ ఉన్నది. సూర్యాపేటలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం చేస్తుండగా జిల్లాను సుందరవనంగా తీర్చిదిద్దడంతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమాలో ఉన్నారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి గతంలో రెండు సార్లు ఓడిపోయారన్న సానుభూతి కాంగ్రెస్‌కున్న క్రేజీ తన గెలిపిస్తారని నమ్మకంతో ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు బీజేపీ తరపున పోటీ పడుతుండగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకతకు గెలిపిస్తాయని ధీమాలో ఉండగా బీఎస్పీ తరపున పోటీ చేసే అభ్యర్థి జానయ్య యాదవ్ భారీ స్థాయిలో ఓట్లు చీలుస్తారని ప్రచారం ఉంది.హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్,సీపీఐ(ఎం)ల మధ్య ప్రధాన పోటీ ఉంది. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న ఉత్తమ కుమార్ తన వ్యక్తిగత చర్యతో పాటు కాంగ్రెస్ గెలిపిస్తుందని భావిస్తుండగా, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ పథకాలు సంక్షేమాలు తరపు గెలిపిస్తారనే నమ్మకంతో ఉన్నారు. సీపీఐ(ఎం తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థి మల్లు లక్ష్మి మహిళా నాయకురాలు కావడం, మహిళా సమస్యలపై అనేక పోరాటాలు సాగించడంతో రాజకీయ అనుభవంతో పాటు మల్లు స్వరాజ్యంకు కోడలుగా ఉండడం వల్ల తన గెలుపుకు ఉపయోగపడతాయని ధీమాలో ఉన్నారు.కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి కు గతంలో ఓడిపోయిన సానుభూతి కాంగ్రెస్ గ్రాఫ్ ఉండడంతోపాటు ఉత్తమ కుమార్ రెడ్డి సతీమణి కావడంతో ఆయన చరిస్మా కలిసి వచ్చి గెలిచే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. సిటింగ్ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సంక్షేమ పథకాలు అభివృద్ధి కలిసొస్తుందని ధీమాలో ఉన్నారు. ఇక్కడి నుంచి పోటీ చేస్తున్న సీపీఐ(ఎం)అభ్యర్థి ఓట్లు చీల్చి గెలుపోటుములపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తుంది. తుంగతుర్తిలో సిట్టింగ్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ,కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామెల్ ఎవరికి వారే గెలుస్తామనే నమ్మకంతో ఉన్నారు. ఇక్కడ పోటీ చేసే బీజేపీ కడియం రామచంద్రయ్యకు నియోజకవర్గంలో కొంత పట్టు ఉంది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో...జిల్లాలోని భువనగిరి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉంది బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు గెలిపిస్తాయనే నమ్మకంతో ఉన్నారు. కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనకు నియోజక వర్గంలో మంచి పేరు ఉండడంతో పాటు కాంగ్రెస్ గ్రాఫ్ ఉండ డంతో దానిపైన ఆశలు పెట్టుకున్నారు. ఇక్కడ నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి పోటీ చేయగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఓట్లను పెద్ద ఎత్తున చీల్చే అవకాశాలు కల్పిస్తుంది. ఓటర్లు ఆలోచించి ఓటేస్తే గెలిచే అవకాశం ఉంటుందని సీపీఐ(ఎం) అభ్యర్థి ధీమా లో ఉన్నారు. ఆలేరు నియోజక వర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి గొంగడి సునీత అభివృద్ధి సంక్షేమ పథకాలపై నమ్మకంతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య తాను చేసిన సేవా కార్యక్రమాలు పార్టీకి ఉన్న ప్రతిష్ట కలిసోస్తుందని ధీమా లో ఉన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
గారి కోర్ట్ : మిర్యాలగూడ
O.S.NO: 58 OF 2020

మధ్యన : గార్లపాటి జయమ్మ ....వాది

మరియు

పోలు రాజేశ్వర్‌రావు ..... ప్రతివాది

To,

పోలు రాజేశ్వర్‌రావు తండ్రి లేట్ సైదయ్య, వయస్సు : 60సంవత్సరములు, వృతి: వ్యాపారము & కరస్పాండెంట్ ఆఫ్ అభ్యాస్ స్కూల్, SLN స్వామి కాలనీ, నల్లగొండ పట్టణం & మండలం & జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన వాది అయిన గార్లపాటి జయమ్మ గారు మీపై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టు, మిర్యాలగూడ నందు అప్పుగా ఇచ్చిన డబ్బులు మీ నుండి రాబట్టుకొనుటకు గాను మీపై కేసు వేసి ఉన్నారు. ఇట్టి కేసు O.S.NO: 58 OF 2020 ఇట్టి కేసులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తమరికి ముట్టనందున, కోర్టు వారి అనుమతితో ఈ పేపర్ పబ్లికేషన్ వేయడం జరుగుచున్నది.

పై కేసు తేదీ : 13-12-2023 నాడు మీ హాజరు నిమిత్తం ఉన్నది. కావునా తమరు ఈ పబ్లికేషన్‌ను నోటీసుగా భావించి తేదీ : 13-12-2023 నాడు ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరపు న్యాయవాది గారు గానీ హాజరై, పై కేసు నందు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలుపుకోగలరు. లేని పక్షంలో కోర్టు వారు తమరి పరోక్షమున ఏకపక్షముగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

(కోర్టు వారి అనుమతితో)

టి. చంద్ర శేఖర్‌రెడ్డి,
న్యాయవాది, నల్లగొండ
సుండి శ్రీనివాస్, న్యాయవాది,
మిర్యాలగూడ.
సెల్ : 9949787632.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE (FOR PROH. & EXCISE OFFENCES) AT : NALGONDA
O.S.NO.583 OF 2021

Between: Lingala Ramulamma and others. ... Plaintiffs

AND

To Whomsoever it may concern and another. .....Defendants.

To,
All concerned

Take notice that the plaintiffs had filed the above suit declaration to declare the plaintiffs as legal heirs and successors of late Lingala Ramchandra Rao and the said suit is posted to 29-12-2023.

Therefore, if any body has got any objection, appear before the above court on the said date at 10-30 A.M., and submit in writing any representation or objection for such sale. Otherwise, the matter will be decided as per law,

SUIT SCHEDULE PROPERTY

House bearing Municipal Door No.6-6-346 constructed on open house plot No.9, within Sy.No.1483, measuring 333.0 Sq. yards situated at Vivekananda nagar colony. Nalgonda town and district and presently bounded as follows.

North:- House of Shyamala.
South:- House of Ravindar.
East-House of S. Venkanna
West:-30 feet wide road.

(BY ORDER OF THE COURT)
MEREDDY NARSIMHA REDDY
Advocate, Nalgonda.

Format C-2

Declaration about criminal cases

[As per the Judgment dt. 25th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors Vs Union of India &Anr].

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS (INC)**
Name of the election : (GENERAL ELECTIONS) MEMBER OF LEGISLATIVE ASSEMBLY-2023
Name of the STATE : TELANGANA

1	2	3	4		5	6	7
	Name of Name of the constituency	Name of candidate	(A)Pending criminal cases		(B)Details about cases of conviction for criminal offences		
SI No			Name of Court, case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court offence(s) & punishment imposed	Description of offence(s) punishment imposed	Maximum Punishment Imposed.
1	96-THUNGATHURTHY (SC)	MANDULA SAMEL	Judicial First Class Court at Thungathurthy	Section 188 IPC (Disobedience to order duly promulgated bby public servant)	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or Election to Legislatives Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Date : 18-11-2023
Place : Thungathurthi

ఉరకలెత్తిన ఉత్సాహం

మొదటిపేజీ తరువాయి...

గెలిపించాలని కోరారు.

నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరిస్తా

- **సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ**

హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని ఏడు మండ లాలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ అన్నారు. మంగళవారం స్థానిక ఇందిరాసెంటర్ నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.తాను పదేండ్లుగా సీపీఐ(ఎం) అనుబంధ సంఘాలలో పని చేశానన్నారు. వ్యవసాయ కార్మికులు, మహిళలు, పేదలు విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు.అసెంబ్లీలో పోరాటాలు చేసే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు లేకపోవడం వల్ల ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.దీంతో పేదలునష్ట పోతున్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా ఉన్న జూలకంటి రంగారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి ఎక్కువగా కనిపి స్తుందన్నారు.ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ అభివృద్ధిపై శ్రద్ధ చూపలేదని విమర్శించారు.వారి సొంత అభివృద్ధి తప్ప నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.నేను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి నర్సింహారెడ్డి కుటుంబాల నుండి వచ్చానాన్ని తెలిపారు.ఈ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై తనకు మంచి అవగాహన ఉందన్నారు. నేను నిరంతరం ప్రజల సమస్యలపై ప్రజల పక్షాన పోరాటాలు,పలు ఉద్యమాల్లో పాల్గొన్నానని వివరించారు.నియోజకవర్గపరిధిలోని మేళ్లచెర్వు, మఠంపల్లి మండలాల్లో సిమెంట్ పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికులకు అక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ ప్రాంత ప్రతినిధులు విఫలమయ్యారన్నారు.ఈ ప్రాంతంలో ఐటీఐ కళాశాల, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.పెండింగ్‌లో ఉన్న లిఫ్టులను పూర్తి చేస్తా మన్నారు.సాగర్ ఆయకట్టు పరిధిలోని భూములకు నీరందిం చేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత మహిళ ఆడపడుచుగా తనను ఆదరించాలని ,ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ రోడ్ షోలో అభ్యర్థి మల్లు లక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్,పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, కొలిశెట్టి యాదగిరి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, కొదమగుండ్ల నగేష్, వట్టెపు సైదులు, ఎస్‌కే.యాకూబ్, భూక్య పాండు నాయక్,పోసనబోయిన హుస్సేన్, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ములకలపల్లి రాములు, వీరబోయిన రవి,జిల్లేపల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న,కొప్పుల రజిత,దండా వెంకటరెడ్డి, వజ్జ శ్రీను,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, యం.రాంబాబు,శీలం శ్రీను,పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మకొమ్మ యోన,రేపాకల మురళీకృష్ణ, చిన్నం వీరమల్లు,నర్సింగ్ లింగమ్మ, జక్కుల వెంకటేశ్వర్లు, తురక వీరయ్య, పిట్టల నాగేశ్వరావు, పాశం వీరబాబు, రేపాకుల వీరస్వామి, ఎలక సోమయ్య, జి.శ్రీను, చింతకాయల పర్వతాలు, మీసాల వీరబాబు, పాశం వెంకటనారాయణ, దుగ్గి అన్నపూర్ణ, ఎన్.శంబయ్య, శీలం సాంబయ్య పీఎన్ఎం రాష్ట్ర నాయకులు సురేష్, నాగ సైదులు పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).

Name and address of candidate : **THANNIRU YADAIAH S/o AYODYA, H.No. 6-2-8, HOUSING BOARD COLONY, NEAR NG COLLEGE, NALGONDA (T&Dt.) - 508001.**
Name of the political party : **INDEPENDENT.**
Name of the election : General E lection **T S L A - 2023**
Name of the constituency : **92- NALGONDA** constituency

I **THANNIRU YADAIAH** (name of candidate), a candidate for the above mentioned election, declare for publication of information. The following details about my criminal antecedents:

Pending criminal cases

Sl. NO	Name of the court	Case no. and dated	Status of case(s)	Section (s) of Act concerned and brief description of offence(s)
1	SESSION COURT, NALGONDA .	1 9 7 2 / 2 0 1 6 NALGONDA 2 TOWN P.S. C.C. No. 1238/2016	PENDING	323, 324 VOLUNTARILY CAUSING HURT BY DANGERIOUS WEAPONS

Details about cases of conviction for criminal offences

Sl No.	Name of court & dates of orders	Description of offence(s) and punishment imposed	Maximum punishment imposed
1	Nill	Nill	Nill

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Date : 26-11-2023,
Place : NALGONDA.

Sd/-
(THANNIRU YADAIAH)

బీర్ల ఐలయ్య విజయం ఖాయమంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆలేరు

ఆలేరులో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య విజయం ఖాయమైనట్టు నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో 8 మండలాలలో ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారోనని రచ్చబండల దగ్గర, చాయ్ హొటల్ వద్ద, బార్బర్ షాపుల వద్ద, పొలం పనుల్లో, కల్లాల అడ్డాల వద్ద తీవ్ర చర్చ జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా కౌలు రైతులు వ్యవసాయ కూలీలు ,నిరుద్యోగ యువత రైతులు, చేతి వత్తుల వారు అధికంగా ఉంటారు. గెలిచేది ప్రస్తుతం పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యనా, ఇప్పటికే రెండు సార్లు గెలిచిన గొంగిడి సునీతనా అని చర్చించుకుంటున్నారు. బిజెపి పట్ల ఓటర్ల కు పెద్ద పట్టింపు లేదు .ప్రతి ముగ్గురిలో ఇద్దరు కాంగ్రెస్ గెలుస్తుందని ఒకరు బి ఆర్ ఎస్ గెలుస్తుందని చర్చలు జరుగుతున్నాయి . పథకాలు అందిన వారు గుమ్మనంగా ఉంటే పథకాలు రానివారు కాంగ్రెస్ తప్పక గెలుస్తుందని వాదించుకుంటున్నారు. బీర్ల ఐలయ్య నాలుగు సంవత్సరాలుగా ప్రజల్లో ఉండి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి గ్రామాల్లో మంచినీరు అందించాడని, ఆపద సమయంలో అంబులెన్స్ ఏర్పాటు చేశాడని , మతి చెందిన పేద కుటుంబాలకు తోచిన సాయం చేసి పిల్లల చదువులకు కూడా సహకరించాడని ఆయన అబిమానులు, పార్టీ కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ఎంత ఆప్తులైన ఒకరి ఇంటికి ఒకరురాని పరిస్థితుల్లో కరోనా వచ్చిన వారి ఇంటి వద్దకు ఆయన స్వయంగా వెళ్లి బియ్యం కూరగాయలు ఆర్థిక సాయం అందించడంతో ప్రజల్లో ఆయనపై అభిమానం పెరగిందని చర్చించుకుంటున్నారు. పథకాలు రాని ఓటర్లు బీర్ల ఐలయ్యకే మా ఓటు అని చెయ్యి గుర్తు మర్చిపోమని చెప్పుకుంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన కౌలు రైతులకు సంవత్సరానికి ఎకరానికి 15000 ,వ్యవసాయ కూలీలకు 12 వేలు, నిరుద్యోగ యువతకు జాబ్ నోటిఫికేషన్ ప్రకటించడం ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం, ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తానని వాగ్దానం చేయడం బీర్ల ఐలయ్యకు కలిసి వచ్చే అంశంగా ఉందని విశ్లేషకులు అంచనా. గుట్టలో నిర్వహించిన రేవంత్ రెడ్డి సైదాపురం సభకు 60 వేల మంది వచ్చినట్లు చర్చ జరుగుతుంది. అధికార బీఆర్ఎస్ పార్టీ కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ ఓట్లు పొందాలని చూస్తుంటే ఐలయ్య మాత్రం సంఘాల జోలికి పోకుండా నేరుగా ఓటర్లను ఇంటింటా కలుస్తూ ఆశీర్వదించమని కోరుతున్నాడని, బీసీ బిడ్డనైన నాకు ఓటేసి గెలిపిస్తే ఆలేరు ప్రాంతాన్ని మరింత అభివద్ధి చేసేందుకు ఆ పదవి దోహదపడుతుందని ఓటర్లకు చెబుతున్నాడని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.



గెలుపు తమనే : ఎంఏ ఎజాజ్

ఈసారి గెలుపు తమదే అని ఆలేరులో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను పర్యవేక్షిస్తున్న ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ తెలిపారు. రెండుసార్లు సునితని గెలిపించారు, ఒక్కసారి బీసీ అభ్యర్థిని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా రుణం తీర్చుకోవాలని కోరారు. ఆలేరు లోని 16 బూత్‌లలో బూత్‌కు 200 చొప్పున కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని చెప్పారు. రెండుసార్లు గెలిపించిన సునీత అండర్ పాస్ పనులు పూర్తి చేయకపోవడం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకపోవడం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తి చేయకపోవడంతో ఈసారి ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేయడానికి విముఖత చూపుతున్నారని వారిపై వ్యతిరేకత తో కాంగ్రెస్ పార్టీకి ఆలేర్ మండలం ఐదు వేలకు పైగా మెజార్టీ రానుందని ఆయన వివరించారు.

సునీతమ్మను గెలిపించాలని హర్షితారెడ్డి ప్రచారం

నవతెలంగాణ -తుర్కపల్లి

బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కూతురు హర్షితారెడ్డి మండలంలోని మాదాపూర్ గ్రామంలో మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలని గడప గడపకి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్**

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ కోరారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) నాయకులతో కలిసి ఆయన ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు. 40 ఏళ్ళుగా ప్రజలు, కార్మికులు, రైతుల పట్ల నిత్యం పనిచేస్తున్న దోనూరి నర్సిరెడ్డిని ప్రజలు ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. డబ్బు బలంతో గెలవాలని చూస్తున్న నాయకులను ఓడించి బుద్ధిచెప్పాలన్నారు. ప్రజల కోసం పోరాడే నాయకున్ని గెలిపించి చట్టసభలకు పంపించాలన్నారు. పచ్చి అవకాశవాద, మతతత్వ రాజకీయపార్టీల నాయకులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, అవ్వారు రామేశ్వరి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, నాయకులు బత్తుల లక్ష్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, దండ అరుణ్‌కుమార్, గోశిక కరుణాకర్, బత్తుల దాసు, ఎర్ర ఊషయ్య, భావండ్లపల్లి స్వామి, బత్తుల రమేశ్, ఎమ్‌డి.రేష్మ, బొడ్డు అనంతరెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.



కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిట్టంపల్లి, పేరేపల్లి, చిన్న కాపర్తి గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు మెట్టు నర్సింహా, పరమేష్, ఐతరాజు నర్సింహా, కోనేటి రాములు,రూపని ఇద్దయ్య,లోడె విష్ణుమూర్తి, యాదయ్య పాల్గొన్నారు.

మనుషుల అక్రమ రవాణా నివారణపై ప్రత్యేక శిక్షణ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

మనుషుల అక్రమ రవాణా, ప్రమాదాలు దాని నివారణ చర్యలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ హిల్ కాలనీ మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ, జూనియర్ కళాశాలలో మరియు పాఠశాలలలో రెండు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ నుండి ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్, కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రచారీ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ రజినీకాంత్ సహకారంతో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరామకృష్ణ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉందన్నారు. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మోసపోయి విదేశాలకు అమ్మకానికి గురౌతున్నారని అన్నారు. అనంతరం సీనియర్ కోఆర్డినేటర్స్:చంద్రయ్య మరియు సురేష్ కుమార్ మాట్లాడారు. అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయినా సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్, శ్రావ్యశృతి, శివ, అనిల్ మరియు ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం ఎలాంటి రాజకీయాలకు సంబందించిన వాయిస్ రికార్డ్స్, ప్రెస్ మీట్‌లు, ప్రచార రథాలు, వాట్సాప్ గ్రూపులో చర్చలు, విద్వేషాలను రెచ్చగొట్టే విదంగా ప్రవర్తనలు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మర్రిగూడ ఎస్ఐ కే రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికలు ముగిసే వరకు ఎలక్షన్ కమిషన్ నిబంధనలను అతిక్రమించరాదని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసుకొని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

విద్యార్థులచే మాక్ అసెంబ్లీ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని విద్యార్థులచే మంగళవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎంఈఓ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు కూకుట్ల నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు. ఉపాధ్యాయుడు యాదగిరి, విద్యార్థులు తయారుచేసిన నమూనా బ్యాలెట్‌లను గుర్తులతో ముద్రించి ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాసులు, విజయపాల్, రాజా వర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలని 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, రాకం సైలేందర్(చిట్టి), జనార్ధన్, పార్టీ మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండా

నవతెలంగాణ-మునుగోడు



పేద ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చల్మెడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మరోసారి కెసిఆర్ మాయమాటలు నమ్మి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మేస్తారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఒకే విడత రైతు రుణమాఫీ చేశారన్నారు. అసెంబ్లీలో అభివృద్ధి కోసం నిధులు అడగమంటే నిద్రపోయే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కావాలా ? అసెంబ్లీలోని ప్రతి సమస్య పరిష్కారం కోసం నిధులు ఇవ్వమని నాలుగేళ్లుగా ప్రభుత్వాన్ని నిలదీసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కావాల్నా ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. అధికార పార్టీ అండతో అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అవినీతికి పాల్పడిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఓడించి అర్ధరాత్రి ఆపద వచ్చిన అన్న అంటే ఆదుకునే ఆపద్బాంధవుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బాతరాజు సత్తయ్య, ఉబ్బరబోయిన నరసింహ, గాదెపాక ప్రభాకర్, పగిళ్ల శ్రీరాములు, కొంక శంకర్, కొంక చంద్రయ్య, కొంక రాజు, కొంక రాము, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండమీది యాదయ్య ఉన్నారు.

జోరుగా పంపకాలు..!





- నామమాత్రంగా తనిఖీలు..
- ఎన్నికల ఖర్చుపై ప్రభావం చూపని ముమ్మర సోదాలు
- ఎక్కడా పట్టుబడని రాజకీయ నాయకుల సొమ్ము
- పట్టుబడుతున్న సామాన్యుల నగదు

నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎక్కడికక్కడ వాహనాల తనఖీలు చేస్తున్నారు. పట్టుబడుతున్న నగదు ఇవన్నీ చూస్తుంటే ఎన్నికల కమిషన్ పగడ్బందీగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తుంది. కానీ వాస్తవం వేరు. అధికారులు చేస్తున్న నిబంధనలేవి నాయకుల ముందు నిలవడం లేదు. తనఖీల దారి తనఖీలదే పంపకం దారి పంపకానిదే అన్నట్లుగా కనిపిస్తుంది. ఎన్నికలంటేనే డబ్బు, మద్యం ప్రవాహంగా మారిన సంగతి తెలిసిందే. ధరలు పెరగడంతో ఖర్చులు మునుపటి కంటే రెట్టింపయ్యాయి. అయినప్పటికీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ఖర్చుకు తగ్గేదేలే అంటున్నారు. కొన్నిచోట్ల ఒక్కో అభ్యర్థి రోజు వారి ప్రచార ఖర్చు రూ .లక్షలు దాటుతుంది. అంత డబ్బు ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారనేది బ్రహ్మ రహస్యంగా మారింది. ఎన్నికలలో నిలిచే వరకు ఖర్చు ఒక ఎత్తైతే, బరిలో నిలిచాక గెలిచేందుకు ఖర్చు మరో స్థాయిని దాటి పెట్టాల్సిన అవశ్యకత అన్ని పార్టీల అభ్యర్థులకు ఎదురవుతుంది.

ఎప్పుడో చేర్చేశారా.!

ఎన్నికలలో అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టకుండా నిలువరించే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ అనేక నిబంధనలు అమలు చేస్తుంది. గత నెల 9న ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే దేవరకొండ నియోజకవర్గంలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 3 స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు, 8 ఎంసిసి బృందాలు, 1 వీడియో బృందం, 31 సెక్టోరల్ అధికారుల నియామకం జరిగింది. 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనఖీలు షురూ చేశారు. ఈనెల 27 వరకు నియోజకవర్గంలో రూ.2,52,03,470 నగదు పట్టుబడింది. ఇందులో ఎఫ్ఎస్‌టి టీం రూ.1,77,12,070, పోలీసుల ద్వారా రూ.74,91,400 పట్టుబడింది. కానీ ఇందులో ఏ అభ్యర్థి సొమ్ము పైసా లేదు. వ్యాపారులు, సామాన్యులు తీసుకువెళుతున్న డబ్బు ఎక్కువగా ఉంది. రాజకీయ నాయకులు ఎప్పుడో తమ సొమ్మును నిలువ చేశారనే చర్చ ప్రజల్లో జరుగుతోంది.

ఈసీ లెక్కలు ఒకలా.. అసలు ధరలు మరోలా

చాయ్ రూ.5, కాఫీ రూ. 6, సమోసా రూ. 10, పులిహోర రూ.30, చికెన్ బిర్యానీ రూ.140, ఇవి అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం నిర్ణయించిన ధరలు. బహిరంగ మార్కెట్లో ఈసీ నిర్ణయించిన ధరలకు వ్యత్యాసం ఉంది. దీంతో ఈసీకి లెక్కలు సమర్పించడం సవాలేనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గరిష్ట వ్యయాన్ని ఎన్నికల సంఘం రూ. 28 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచింది. కానీ ఎన్నికల సంఘం ఖరారు చేసిన ధరలు అభ్యర్థులకు దడ పుట్టిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న ధరలకు, ఈసీ నిర్ణయించిన ధరలకు అసలు పొంతనే లేదని చర్చ జరుగుతుంది.

రాత్రి వేళల్లో అంతర్గత సమావేశాలు, దావతులు

ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారం చేపట్టిన అభ్యర్థులు రాత్రివేళ పార్టీ ముఖ్య నాయకులతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. రోజు జరిగే పరిణామాలను నాయకుల ద్వారా తెలుసుకుంటున్నారు. గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాలపై వారితో చర్చిస్తున్నారు. పోలింగ్ రోజున అందరూ సమన్వయంతో పనిచేసేందుకు పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రధానంగా వివిధ సామాజిక వర్గాలలోని ముఖ్యులు తమకు అనుకూలంగా పనిచేసేలా మంతనాలు చేస్తున్నారు. ఆయా సామాజిక వర్గాలతో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. రోజురోజుకు ఆయా పార్టీల దావతులు పెరుగుతున్నాయి .సామాజిక వర్గాల వారీగా యువతకు ఎక్కడికక్కడ జోరుగా దావతులు ఏర్పాటు చేస్తూ మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మునుగోడు ఫార్ములా అమలు..

మునుగోడు ఉప ఎన్నికలలో ఆలంభించిన ఫార్ములాలను అన్ని పార్టీల అభ్యర్థులు అవలంబిస్తున్నారు .అప్పుడు సక్సెస్ కావడంతో ఈ ఎన్నికల్లోను ఆశలు పెట్టుకున్నారు. ఓటర్ లిస్టు ప్రకారం వారు ఉంటున్న ప్రాంతంలోనే సమావేశాలు నిర్వహిస్తూ వారిని మచ్చిక చేసుకుంటున్నారు. 100 మంది ఓటర్ల అవసరాన్ని బట్టి ఒకరు, ఇద్దరు వ్యక్తులను ఇన్చార్జీలుగా నియమిస్తున్నారు. అన్ని వారే చూసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఖర్చు పెట్టి తీసుకొచ్చిన తరువాత ఓటు బదిలీ కాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అంతే కాదు ఇతర పార్టీల వారిని కలువకుండా, నేరుగా వారిని పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకొచ్చే ప్రణాళికలు చేపట్టినట్లు పార్టీ నేతలే పేర్కొంటున్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోయిన వారందరినీ ఎంత ఖర్చు అయినా సరే తిరిగి వారి సొంత గ్రామాలకు తీసుకొచ్చే చర్యలు తీసుకుంటున్నారు .దేవరకొండ నియోజకవర్గం లో 20వేలకు పైగా వలస ఓటర్లను ప్రధాన పార్టీల నాయకులు ఎప్పుడో ఏర్పాట్లు చేసుకున్నారు.

నిజాయితీ ఉంటే ఎన్నికల బరినుండి తప్పుకో



కాంగ్రెస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

అభివృద్ధి పనుల కోసమే పార్టీ మారానని చెప్పిన చిరుమర్తి లింగయ్య.. ఐదేళ్ల కాలంలో ఆ పనులను ఎందుకు ప్రారంభించలేదని, వాటిని సాక్షాలతో సహా నిరూపించానని, చిరుమర్తికి నిజాయితీ ఉంటే తక్షణమే ఎన్నికల బరి నుండి తప్పుకోవాలని, లేదా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం డిమాండ్ చేశారు. మంగళవారం పొన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయిటిపాముల ప్రాజెక్ట్ లిఫ్టు నిర్మాణానికి సంబంధించి 2018 లోనే జీవో కాపీ తీసుకొచ్చానని, నాడు ఎన్నికల బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని వీడియోలతో చూపించానన్నారు. 15 సంవత్సరాలు కాపాడిన కోమటిరెడ్డి బ్రదర్స్‌పై చిరుమర్తి విమర్శలు చేయడాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేయాలి

ఎన్నికల కమిషన్ నుండి వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి
జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శాసన సభ సాధారణ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ లు ఓటు వేయడానికి సమస్య లేకుండా అన్ని సదు పాయాలు కల్పించడం జరిగిందని,ఎక్కడ కూడా ఓటర్ లకు అసౌకర్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ రోజున ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పోలింగ్ రోజున టోల్ ఫ్రీ నంబర్ 1950 కు,సి.విజిల్ ద్వారా,ఎన్నికల కమిషన్ నుండి వచ్చిన పిర్యాదులు పై కంట్రోల్ రూం లో సిపి ఓ చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ రోజు జిల్లా కలెక్టరేట్ నుండి కంట్రోల్ రూం ఏర్పాటు చేసి వెబ్ క్యాష్టింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్ లు, కమ్యుని కేషన్ కంట్రోల్ రూం,మీడియా మానిటరింగ్ రూం లో అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు.పోలింగ్ సామగ్రి డిఆర్సి నుండి పంపిణీ కి ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ రోజు సీనియర్ సిటిజన్ లు,వృద్దులకు వాహన సౌకర్యం,వాలంటీర్స్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నవతెలంగాణ

'రాజ్యాంగస్ఫూర్తిని కాపాడుకోవాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న కేసీఆర్‌ను,ఫాసిస్టు స్వభావంతో విద్వేషాలను రెచ్చగొడుతున్న నరేంద్రమోడీ ప్రభుత్వాలను గద్దే దించాలని ప్రజాస్వామ్యవాదులు పిలుపునిచ్చారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ ముత్తవరపు. రామారావు అధ్యక్షతన మంగళ వారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో జరిగిన సమావేశంలో టీపీజేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ లు రవిశంకర్, అంబటి నాగయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీజేఏసీ నాయకులు రాయపూడి (చిన్ని)వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ తరపున పందిరి నాగిరెడ్డి, సీపీఐ(ఎం) తరపున ముత్యాలు, సీపీఐ తరపున దొడ్డ వెంకటయ్య, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ తరపున ఉదయగిరి, తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు జి.కోటయ్య, ప్రముఖ జర్నలిస్ట్ గంధం బంగారు, మహిళా ఉద్యమనాయకురాలు బంగారు నాగమణి, పి.రాఘవరెడ్డి, వక్కావంతుల నర్సింహారావు,తోట రంగారావు, ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో షేక్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్వాములకు అన్నదానం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

అయ్యప్పస్వాములకు, శివ స్వాములకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఎల్ఐసీ విస్తరణ అధికారి సైదానాయక్ అన్నారు.మంగళవారం పట్టణంలోని హుజూర్ నగర్‌రోడ్డులో గల గాలి రమేశ్‌నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాలి. శ్రీనివాస్‌నాయుడు, గడ్డం సూర్యరెడ్డి, సీతారాంసింగ్,స్వాములు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే ఆశయాలు సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి యువత సాధించాలని పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పెరిక హాస్టల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి. కృష్ణయ్య, పత్తిపాక. జనార్ధన్,కట్టెబోయిన. శ్రీనివాస్ యాదవ్, రామినేని. సత్య నారాయణ, బుడిగం కిరణ్, వేణు,రామకృష్ణ, శంకర్, గోపి,సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు, సామాన్య ప్రజలకు, వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల చివరి రోజు ప్రచార కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసమే అధికారాన్ని దుర్వినియోగం చేశారని ప్రజలందరూ విషయాన్ని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. రెండు రోజులు మిగిలి ఉందని ఎన్నిక రోజు వివి ప్యాడ్ లోప్రతి ఒక్కరూ ఐదో నెంబర్‌పై గల చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. పూర్తిస్థాయిలో నకరికల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉ షయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ల దూదిమెట్ల స్రవం,తి, సట్టు సత్తయ్య, సిపిఐ నాయకులు శ్రవణ్ కుమార్, జేరి పోతుల భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు కైసర్ మహమ్మద్ అలీ కలీం కరీం పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చండూరు

బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి వెంకన్న, గాలి నారాయణ, సంగెపు సువర్ణ పాల్గొన్నారు.

సౌభాగ్యలక్ష్మితో పేద మహిళలకు భరోసా

నవతెలంగాణ-డిండి

బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు భరోసానిస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సతీమణి రమావత్ శ్యామల అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల పేద మహిళలకు రూ.3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తుం నాగార్జున్ రెడ్డి, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్ రెడ్డి, ముత్యాల యాదవ్ రెడ్డి, సుస్కాండ్ల ధర్మారెడ్డి, వార్డుమెంబర్ సుస్కాండ్ల లక్ష్మమ్మ తూం రాజేందర్ రెడ్డి, సాకలి లింగమయ్య, భగవంతరావు పాల్గొన్నారు.

హోరెత్తిన సూర్యాపేట జిల్లా

- నేడు కీలకం
- ప్రలోభాలకు ఎర
- నగదు,మద్యం పంపిణీకి భారీ ఏర్పాట్లు
- కోదాడ,హుజూర్‌నగర్ రోడ్ షోలో పాల్గొన్న బృందాకరత్
- మెగా ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్,కాంగ్రెస్
- బీజేపీకి మద్దతుగా హాజరైన మందకృష్ణమాదిగ
- ఇంటింటికి ప్రచారం చేపట్టిన బీఎస్పీ, పలు పార్టీల అభ్యర్థులు

నవతెలంగాణ-సూర్యాపేట

శాసనసభ సమరంలో అభ్యర్థుల మధ్య చివరి అంకంగా సాగిన ప్రచారం జిల్లాలో హోరెత్తింది.మైకులహోరుతో పాటు డిజిటల్ ప్రచార రథాలు,రోడ్‌షోలతో జిల్లాలో సందడిగా మారాయి.ఈ క్రమంలో ప్రచార గడువు మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ముగుస్తుండటంతో అభ్యర్థులంతా ప్రచారంలో భాగంగా హడావుడి సృష్టించారు.ఐదు గంటలు దాటిన తర్వాత జిల్లా అంతటా నిబంధనలతో మూగబోయింది.ఈ క్రమంలో పరిశీలిస్తే....అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్ 9న షెడ్యూల్ విడుదలైన విషయం తెల్సిందే.అనంతరం ఈనెల 3 న తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 10 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ,13 న నామినేషన్ల స్క్రూట్నీ, అనంతరం 15 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణలు జరిగాయి. అనంతరం ప్రధాన పార్టీల అభ్యర్థులు రెబల్స్ తో పాటు అసంతృప్తి జ్వాలలను నజరానా లతో అసమ్మతి వాదులను సంతృప్తిపరచగా అనంతరం నామినేషన్లు వేయడం తర్వాత విత్‌డ్రాలు జరిగాయి.



జిల్లాలో 50 రోజులు సాగిన ఎన్నికల సందడి...

దీని తర్వాత ప్రధాన అభ్యర్థులు ప్రచార హెూరు తో ప్రజల్లోకి వెళ్లారు .ఈ రకంగా గత 50 రోజుల నుండి జిల్లా అంతటా కూడా రాజకీయ సందడి నెలకొంది. ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు అభ్యర్థులు ప్రచారాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడిపారు. అదేవిధంగా మైకుల హెూరు తో పాటు డిజిటల్ ప్రచార రథాలు కూడా జిల్లాలో సందడిగా మారాయి. ప్రధానంగా గత రెండు వారాల నుండి జిల్లాలో అభ్యర్థులంతా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రచారాలు నిర్వహించుకున్నారు. అదే విధంగా జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు స్టార్ క్యాంపైనర్ లతో సభలు, రోడ్ షోలు నిర్వహించారు. ప్రధానంగా గత ఎన్నికల్లో, ఎన్నడూ లేని విధంగా ఈసారి అభ్యర్థులు డిజిటల్ ప్రచారాలను వినియోగించడం ఆకర్షణగా నిలిచింది. ఈ క్రమంలో ప్రచారానికి తెర పడటంతో అభ్యర్థులు ఓటర్లను ఎలా లొంగదీసుకోవాలనే దిశగా సమాలోచనలు చేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ,హుజూర్నగర్ నియోజకవర్గాలలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా ఎన్నికల బరిలో ఉన్నారు.

బుధవారం కీలకం...

పోలింగుకు మధ్య గడువు బుధవారం ఒక్కరోజు మిగిలి ఉండటంతో ఈ రోజును అభ్యర్థులు కీలకంగా భావిస్తున్నారు. ఇందుకుగాను గ్రామ, పట్టణ, మండల కేంద్రాలలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందుకుగాను మద్యం, నగదు పంపిణీ కోసం తమ తమ అనుచరుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు డంపు చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఓటుకు వేయి నుండి మూడు వేలు ఇవ్వడానికి ప్రధాన అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు బహిరంగ విమర్శలు నెలకొన్నాయి.

ప్రలోభాలకు అవకాశం జిల్లాలో ఎక్కడ చూసినా కూడా ఫలానా అభ్యర్థి ఇంత ఇస్తున్నాడని, మరో అభ్యర్థి ఎంత ఇస్తున్నాడనే చర్చ ఓటర్ ల మధ్య నెలకొంది. ఈ క్రమంలో జిల్లాలోని ప్రధాన పోటీదారులు తమ కుటుంబ సభ్యులను, బంధుగణాన్ని రంగంలోకి దింపారు. వీరి ద్వారా డబ్బులు, మద్యం పంపిణీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా బుధవారం కీలకంగా మారింది. ఈరోజు ను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులు తపిస్తున్నారు. అదేవిధంగా పోలింగ్ జరిగే గురువారం రోజున కూడా అప్పటికప్పుడు ఓటర్లకు డబ్బులు ఇచ్చేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఓటర్లకు నగదు, మద్యం చేరితే తప్పనిసరిగా విజయం సాధించ వచ్చానే ధీమాలో అభ్యర్థులున్నారు. ఈ క్రమంలో కొంతమంది అభ్యర్థులు గెలుపు మాదే అంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గెలుపు కోసం డబ్బు పంపిణీ లో రాజీ పడేది లేదని అభ్యర్థులు ఆయా ఏర్పాట్లలో ఉన్నారు. పలు మార్గాల ద్వారా నేటి రాత్రి డబ్బు పంపిణీకి అక్రమ మార్గాలను సుగమం చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగం జిల్లాలో గట్టి నిఘా ను పెట్టింది. ప్రచారం గడువు ముగియగానే అధికారులు, పోలీసులు ఎక్కడికక్కడే తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అభ్యర్థులు మాత్రం ప్రచారం సమాప్తం కావడంతో మిగిలిన 24 గంటల గడువును ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే దానిపై కసరత్తులు చేస్తున్నారు.

రోడ్ షోలో పాల్గొన్న బృందాకరత్....

మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు గడువు ముగియడంతో పాటు ఇదే చివరి రోజు కావడంతో ప్రచారాన్ని అభ్యర్థులు హెూరెత్తించారు. కోదాడ,హుజుర్ నగర్ లలో సిపిఐఎం అభ్యర్థులు మట్టిపెల్లి సైదులు, మల్లు లక్ష్మీ ల విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన రోడ్ షోలో పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి భారీ మెగా ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రెడ్డి పక్షాన ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. బిఎస్పి అభ్యర్థి జానయ్య యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు తరుపున యం.ఆర్.పి.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ రకంగా పలు పార్టీల అభ్యర్థులు గడువు చివరి రోజును సమయాన్ని, సెకండ్ లను నిమిషాన్ని, గంటలను సద్వినియోగం చేసుకునేందుకు నానా యాతనలు పడ్డారు. ఇక ప్రచార ఘట్టం ముగియడంతో అభ్యర్థులంతా బుధవారం, గురువారం లను ఏవిధంగా తమకు అనుకూలంగా మార్చుకోవాలనే పనిలో పడ్డారు. ప్రధానంగా ప్రచారం ముగియడంతో అభ్యర్థుల మధ్య నెలకొన్న పోరు తార స్థాయికి చేరుకుంది. ఎవరు గెలుస్తారో అనే చర్చ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. ఇందులోనే సందట్లో సడేమియా లాగా పలు సర్వేలు పోస్టింగ్ లతో వైరల్ అవుతున్నాయి. పోలింగ్ గడువుకు ఇంకా 24 గంటలు మిగిలి ఉండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. 30 న జరిగే పోలింగ్ అనంతరం అభ్యర్థులలో గెలిచే విజేత ఎవరన్నది డిశంబర్ 3 న జరిగే కౌంటింగ్తో తేలనున్నది.

గీతకార్మికులకు అనేక సంక్షేమపథకాలు

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో ఎక్కడా లేని విధంగా గీత కార్మికుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అభ్యర్థి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ రాష్ట్ర కమిటీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కెక్కిరేణి నాగయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం స్థానిక వన మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వంలో హైదరాబాదులో నీర ప్రాజెక్టును ఏర్పాటు చేయడంతో పాటు అడ్డ, చెట్ల పన్ను రద్దు చేసి ప్రతి గీత కార్మికుడికి బీమా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేన న్నారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతులను కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. నీరాను కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఎకరం స్థలంలో రూ. 2.50కోట్లతో గౌడ కుల స్తులకు ఆత్మగౌరవ భవ నాన్ని మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ రాష్ట్ర నాయకులు బైరు వెంకన్నగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ యాదగిరి, గీత కార్మిక సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్, పల్స వెంకన్న, కెక్కిరేణి సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, ఎల్గూరి గోవిందు, గుణగంటి కృష్ణ, రాంబాబు, మండాది గోవర్ధన్, కెక్కిరేణి ఆనంద్, రాపర్తి రవి, రాచకొండ నాగార్జున్, బైరు మహేష్, రాపర్తి రాము, రాపర్తి సైదులు, తాళ్ళపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.





కష్టజీవుల నాయకుడు రంగన్నను గెలిపించండి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

గత 40 సంవత్సరాలుగా కార్మికుల కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందిన జూలకంటి రంగన్నను మిర్యాలగూడ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. మంగళవారం మాడుగులపల్లి మండలంలోని చర్లగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి, బిఆర్ఎస్ పాలనలో దేశం రాష్ట్రం అధోగతి పాలయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను కాల రాశారని ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం తుడిచి పెట్టేసిందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని దేశంలో రెండు పూటలా తిండి తినలేని పరిస్థితులకి పేదలని, మోడీ ప్రభుత్వం నెట్టివేసిందని ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించలేదని తెలిపారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాల మాట చెప్పి నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని దేశంలో భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ సెక్యులర్ ప్రజాస్వామ్యం పదాలను తొలగించి ప్రశ్నించే వారిపైన దాడులకు ఉసిగొలుపుతుందని అన్నారు.మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని తుంగలో తొక్కిందని డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించిందని జ్యోతిష్యము మూఢనమ్మకాలు లాంటి పాఠాలలో ప్రవేశపెట్టడం దౌర్భాగ్యస్థితికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల నాయకులు రాములు, లక్ష్మయ్య, ఆంజనేయులు, మమత, నాగలక్ష్మి, సుగుణమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హాట్రిక్ కొట్టడం ఖాయమని గొర్రెల మేకల పెంపకం దారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవ రాజు, సర్పంచ్ ఏకుల కవిత విజయ్, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్ కుమార్, నాగేల్లి వెంకటయ్య, మాచర్ల స్వామి, సీనియర్ నాయకులు దూదిమెట్ల బిక్షమయ్య, నోముల పాండు, గుండగొని నాగరాజు, దూదిమెట్ల సైదులు, బొబ్బలి కిరణ్, కొండ భద్రయ్య, కల్లెపల్లి యాదగిరి, గోవర్ధన్, శ్రీను, భాగ్యరాజు, నోముల నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-గుడిపల్లి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, అలాంటి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్(టీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు. మంగళవారం పీఏపల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా విజ్ఞతతో ప్రలోభాలకు గురికాకుండా రవీంద్ర కుమార్‌ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కన్నయ్య నరసింహ నెల్సన్ యేసు అరుణ్ నాగరాజు వంశీ పాల్గొన్నారు.

మహా పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామంలో శ్రీ ఇష్టకామేశ్వర హరిహర సుత అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమమునకు బుధవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, శ్రీ వైష్ణవి కన్స్ట్రక్షన్స్ పాండు రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన అయ్యప్ప భక్తులతో కలిసి ప్రేత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, షేక్ ముస్తాఫ, శ్రీకాంత్ రెడ్డి,అబ్దుల్ కరీం, భక్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్శిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గె లిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి కోరారు. మంగళవారం మండలంలోని చేరువుడం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలని కోరారు . ఈ. కార్య క్రమంలో ఆ పార్టీ సీ నియర్ నాయకులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు గుంటోజు శ్రీనివాస్ చారి, శాఖాకార్యదర్శి గుంటో జు సుదర్శన చారి. మండల కమిటీ సభ్యులు కర్ధాల బిక్షమయ్య,దొనూరు నారా యన్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి,వెల్మినేటి భస్వా రెడ్డి, నర్శి రెడ్డి,గుంటోజు వెంకటాచారి,సింగం నర్సింహ, సురుకంటి సత్తి రెడ్డి,కర్తాలసత్తయ్య, తది తరులు పాల్గొన్నారు.

నోటు తీసుకో... ఓటు వేసుకో..!

- బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రలోభాలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఓటర్లకు ప్రలోభాలు పెట్టి పర్వం నియోజవర్గాలలో జోరుగా సాగుతుంది. డబ్బు మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నారు. బహిరంగంగానే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల అనుచరులు పంపిణీ చేస్తున్నారు. ఓటు స్లిప్పుల ఆధారంగా ఓటుకు నోటు ఇస్తున్నారు. మిర్యాలగూడ నియోజవర్గంలో అధికార బీఆర్ఎస్ నాయకులు ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటుకు 500 రూపాయలు చొప్పున ఇస్తున్నారు. ఆ పార్టీ సర్పంచులు వార్డు కౌన్సిలర్లు ఇన్చార్జిలు పోలింగ్ స్టేషన్ల వారీగా నగదును విపరీతంగా పంచుతున్నారు. కొందరు తమ ఇళ్లలో ఉండి ఓటర్లను ఒక్కొక్కరిగా పిలిపించి ఓట్ల ఆధారంగా లెక్క కట్టి డబ్బులు ఇస్తున్నారు. డబ్బులు ఇచ్చే సమయంలో ఓటు తమ పార్టీ కే వేయాలని ఓటర్లతో ప్రమాణం చేయించుకుంటున్నారు. వారు నమ్మి పూజించే దేవుళ్ల పేరుమీద ఒట్టు వేయించుకుని ఇస్తున్నారు. ప్రమాణం చేస్తేనే డబ్బులు ఇస్తామని మెలిక పెట్టి ఓట్లర్ల తో బలవంతంగా ప్రమాణం చేయించుకుంటున్నారు.

పట్టించుకోని అధికారులు..

ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ప్రలోభాలకు తావివ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల అధికారులు గొప్పలు చెప్పుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది కల్పించడం లేదు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు పోటీలు పడి మరి డబ్బు మధ్యాన్ని విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రలోభాలపై సామాన్య ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన లేదు. పైగా సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లతో సహా ఆ పార్టీ నాయకులకు సమాచారం అందించి పోలీసులు, రెవెన్యూ అధికారులు మధ్యవర్తిత్వం చేస్తున్నారు. ఒక దశలో ఎన్నికల కోడ్ అమల్లోకి ఉన్నదని విషయాన్ని కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నీతి నిజాయితీ కలిగిన అభ్యర్థులు గెలుపు పొందే అవకాశంలో కూడా లేకుండా పోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రలోభాలపై దృష్టి సారించి డబ్బు మద్యం పంపిణిని అరికట్టి ప్రజలు స్వచ్ఛందంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధంగా అవకాశం కల్పించాలని మేధావులు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఈ నెల 30న పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేశామని మిర్యాలగూడ ఎన్నికల అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ అనుబంధ జాబితా కలుపుకుని సుమారు 2,31,391 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో పురుషులు 1,13, 912మంది, మహిళలు 1,17,455 మంది, ట్రాన్స్ జెండర్ 25, సర్వీస్ ఓటర్స్ 31 మంది ఉన్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షణకు 30 మంది సెక్టరియల్ ఆఫీసర్స్, 30 మంది రూట్ ఆఫీసర్స్, 1,841 పోలింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామన్నారు. సుమారు178 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. నియోజవర్గంలోని సుమారు 1,250 మంది దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చేందుకు ఆటో రిక్షాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. వారిని పోలింగ్ కేంద్రంలోనికి వీల్ చైర్స్ లో తీసుకెళ్లేందుకు వాలంటీర్లు నియమించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో పోల్ చిట్టీల కోసం హెల్ప్ డెస్క్, ప్రాథమిక చికిత్స కోసం వైద్య సహాయ టీమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల సామాగ్రి తరలింపు కేంద్రంలో ఈ నెల 29న సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రమైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధికారులు, సిబ్బంది పనులు ప్రారంభిస్తారని, 29న 56 బస్సుల్లో సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తారన్నారు.



డబ్బు, మద్యం పంపిణీ సమాచారమందిస్తే చర్యలు తీసుకుంటాం: డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పార్టీల నాయకులు, అభ్యర్థులు డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నారని సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక డిఎస్పీ పి. వెంకటగిరి తెలిపారు. తనకు గాని సీఐ, ఎస్ఐలు, 100 కు సమాచారం అందిస్తే వెంటనే రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మిర్యాలగూడలో సెక్షన్ 144 పోలింగ్ రోజున అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 200మీటర్ ల్ వరకు ఎవరిని అనుమతించమని వారన్నారు. అధికారులు, పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తారని పోలింగ్ ఏజంట్లు తెల్లవారుజామున 4 గంటల లోపు చేరుకోవాలని కోరారు. 600 మంది పోలీసులు, సిఐఎఫ్ బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.

మైక్రో అబ్జర్వర్ల రాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓ లు, ఎపిఓ లు, ఓపిఓ ల,మైక్రో ఆబ్జర్వర్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు అవినాష్ చంపావత్,అర్. కన్నన్, కె.బాలసుబ్రమణ్యం ల సమక్షంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓ, ఎపిఓ, ఓపిఓ లకు పోలింగ్ స్టేషన్లో వారీగా విధులు కేటాయించడం జరిగింది. అదేవిధంగా మైక్రో అబ్జర్వర్ల మూడవ విడత లొకేషన్ వారిగా ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ బిక్షపతి, ఎన్ఐసి అధికారి



గణపతిరావు, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, ఎలక్షన్ డిటి విజయ్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుడి మృతి

నవతెలంగాణ-కట్టంగూర్

మండల పరిధిలోని ఈదులూరు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) మాజీ గ్రామ కార్యదర్శి కల్లుగీత కార్మిక సంఘం డివిజన్ నాయకులు నకిరేకంటి అంజయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికదేహానికి వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో పార్టీ పటిష్టత కొరకు అంజయ్య ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. వారి వెంట పార్టీ సీనియర్ నాయకులు లకపాక రాజు, మురారి మోహన్ చిలుముల రామస్వామి, జాల రమేష్,దండేంపల్లి శ్రీనివాసు, గుడుగుంట్ల రామక్రిష్ణ,గ్రామశాఖ కార్యదర్శులు కర్నాటి రాములు, గంట వెంకన్న, దశరథ,పున్న ఆగయ్య, రామిరెడ్డి, రాజు రవీందర్ పాల్గొన్నారు.

అందరికీ న్యాయం చేస్తాం



బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి మూడోసారి ఎమ్మెల్యే అయిన తర్వాత అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ట్రిబుల్ ఆర్ బాధితులు అపోహ పడవద్దని కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం .పట్టణ కేంద్రంలోని రాయగిరి మూడు నాలుగో వార్డులలో విస్తృత ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. ఈనెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో శేఖర్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోలుపుల అమరేందర్ ,భువనగిరి సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,కౌన్సిలర్ నాయిని అరుణాపూర్ణ చందర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వళ్ళపు విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ యువకులు అరవింద్,నరేష్,శ్రావణ, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, దోశపటి హరీష్,నాగారం నరేష్, పాల్గొన్నారు,

బీఆర్ఎస్ లో గెలిపించాలని భారీ బైక్ ర్యాలీ..

టిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్ఆర్ఐ కేటీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు కొలను ప్రవీణ్ రెడ్డి ప్రముఖ న్యాయవాది ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎన్ఎస్ కళాశాల నుండి చెరువు కట్ట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని తిరిగి మూడోసారి అధికారంలోకి తీసుకొస్తాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బోనగిరి పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ కౌన్సిలర్లు భగత్, వేణుగోపాల్, కోళ్ల గంగాధర్,జిల్లా నాయకులు కుతడి సురేష్,వాల్లపు విజయ్,పెంట నితీష్,ఎలిమినేట్ మహేందర్ రెడ్డి,గోర్ల అఖిల్,గోర్ల నని, తదితరులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం

నవ తెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని మంగళవారం.ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ తడక వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభవ అనిల్ కుమార్ రెడ్డికి ఒక్కసారి అవకాశమివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం సామ మధుసూదన్ రెడ్డి సామ మోహన్ రెడ్డి జగన్ రెడ్డి భారత లవ కుమార్ మరి నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో కవాత్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణంలో సాయుధబలగాలతో చౌటుప్పల్ డివిజన్ ఏసీపీ వై.మొగలయ్య మంగళవారం కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ఎస్. దేవేందర్ చౌటుప్పల్ రూరల్ ఇన్‌స్పెక్టర్ మోహన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కే.యాదగిరి,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో కుంభం

నవ తెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి రైల్వే స్టేషన్ లో ప్రయాణికులను కలిసి వారితో మాట్లాడి ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరిన భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం భువనగిరి చెరువు కట్ట మీద కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి వాకర్స్ తో సంభాషించారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి చెరువు కట్ట మీద వాకింగ్ చేస్తున్న వాకర్స్ ను కలిసి ఇప్పుడు జరిగే ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణంలోని స్థానిక శివ ఉడిపి హొటల్ లో అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికుమార్ , పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైన్ షాపుల మూసివేత

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 27 వైన్ షాపులు, ఐదు రెస్టారెంట్లు, బార్లు, మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు మూసివేసి సీలు వేసినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్ తెలిపారు. సీలింగ్ 30వ తేదీ పోలింగ్ ముగిసిన తర్వాత మాత్రమే తెరవాల్సి ఉంటుంది అన్నారు. సీలింగ్ ప్రక్రియను జిల్లా అధికారి కే నవీన్ కుమార్ పర్యవేక్షించారు. జిల్లాలో గల 82 వైన్స్ లు, 12 బార్లు, రెస్టారెంట్లు, సీల్ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ బి నాగిరెడ్డి ఎస్ఐలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని ఏదుళ్లగూడెం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బోడపట్ల భారతమ్మ భర్త జాన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ , ఎంపీటీసీ గూడురు వెంకట్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, గుర్రం లక్ష్మారెడ్డి, గరిసె రవి, కాసుల వెంకన్న, పుల్లగుర్ల సుదర్శన్ రెడ్డి, గూడురు అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డి పల్లి కాల్వ పాపం జగదీశ్‌రెడ్డిదే

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో కాలువలు అన్ని పూర్తి చేస్తాం
అక్రమంగా సంపాదించిన ప్రతి పైసా వసూలు చేసి ప్రజలకు పంచుతాం
ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలు పాపం జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లేదేనని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సోమవారం రాత్రి మండలంలోని సిరిపురం, వెల్లంకి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపును ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి కాల్వనిర్మానానికి మా కుటుంబ కంపెనీ అయిన రాఘవ కన్స్ట్రక్షన్ ద్వారా మంత్రి జగదీశ్ రెడ్డి తొత్తులు టెండర్లు వేసి కాంట్రాక్ట్ తీసుకున్నారని తెలిపారు. పేరు మాత్రమే మాదని కాంట్రాక్టు మాది కాదని, ఏ చర్చ చేయడానికైనా సిద్ధమేనన్నారు. మంత్రి ఆయన అనుచరులకు సబ్ కాంట్రాక్టు ఇప్పించి కమిషన్ తీసుకున్నారని ఆరోపించారు. తానే గనక కాంట్రాక్ట్ తీసుకొని పార్టీ మారిన తర్వాత నా కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. ఇంకా ముందుకెళ్లి పూర్తి ఆధారాలు బయట పెడితే మీ తలకాయలు ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని ఆరు నెలల్లో కాలువలు అన్నిటిని పూర్తిచేసే బాధ్యత వేముల వీరేశం, నేను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ తీసుకుంటామని తెలిపారు. కేసీఆర్ మాటలకు మోసపోవద్దని, వేముల వీరేశం చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి 78 నుంచి 82 సీట్లు రానున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ 24 గంటలు మీకు అందుబాటులో ఉండి, మీకు సేవకుడిగా పనిచేస్తానని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలాగా చూస్తాననిా తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, చామల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, పున్న రమేష్, తాటిపాముల శేఖర్ గౌడ్, పెద్దలు, మందడి ఉదయ రెడ్డి, మందడి రవీందర్ రెడ్డి, అప్పం రామేశ్వరం, నకిరేకంటి గణేష్, దొమ్మాటి లింగారెడ్డి, ఎడ్ల సురేందర్ రెడ్డి, జేల్లా వెంకటేష్, ఎండి.అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు సీపీఐ(ఎం)కు ఓటేయాలి

ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

వికలాంగుల 39 అంశాల డిక్లరేషన్‌ను సీపీఐ(ఎం) మేనిఫెస్టోలో పెట్టి వికలాంగుల సమస్యల పరిష్కారం పోరాటం చేస్తున్న ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు.చౌటుప్పల్ మండలం పంతంగి అంకిరెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం, తాళ్లసింగారం గ్రామాలలో మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సీపీఐ(ఎం) సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవనగంటి నరసింహ,కే.సత్తయ్య, గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎం,యాదయ్య,బి. రాములు,వెంకటేశం,ఎడ్ల రామచంద్రం,స్వాతి తదితరులు పాల్గొన్నారు.



రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- బీబీనగర్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంగళవారం మండలంలోని మాహదేవపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. 30న జరిగే ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం వచ్చాక కచ్చితంగా అమలు చేసి తీరుతుందని భరోసా ఇచ్చారు. చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండం అనిత ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్, నాయకులు శివారెడ్డి, మునిగల కృష్ణ, జంగయ్య, రమేష్, అనిల్ రెడ్డి, స్వామి రెడ్డి, జాంగిర్, కరుణాకర్, సురేందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రవీందర్, కొండల్, బాలరాజు, రాము, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పభుత్వాన్ని మార్పిడి చేయాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -తుర్కపల్లి

పంట మార్పిడి చేస్తే పంట దిగుబడి పెరుగుతుంది ప్రభుత్వాన్ని మారుస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలమైనట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోరేడ్డి వనజ హనుమంత రెడ్డి మాజీ సర్పంచ్ సోమల వెంకటేశం నాయకులు పసుల సత్యనారాయణ ఆకుల శేఖర్ యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన శాలివాహన నాయకులు మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి జంగయ్య ఆధ్వర్యంలో 25 కుటుంబాలు శ్రీ మత్స్యగిరి దేవస్థానం మాజీ చైర్మెన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలువాహన కులస్తులు మట్టిని నమ్ముకొని జీవిస్తారని, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన శాలివాహన కుల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. పార్టీలో చేరిన గంగదారి శ్రీనివాసరావు, బిక్షమయ్య, లింగయ్య, పెద్ద శంకరయ్య, మల్లయ్య చంద్రయ్య, పెద్ద యాదయ్య, కనకయ్య, జంగయ్య, శ్రీను, అశోక్, సురేష్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కల్యాకరి రాములు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన కబడ్డీ ఉమెన్స్ జట్టు

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 70వ సీనియర్ గర్ల్స్ జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్ లో ,ఆలేరు మండలం గొలనుకొండ పాఠశాలకు చెందిన కాళ్ళ మనీషా, మారుపల్లి అర్చన, తొమ్మిదవ తరగతి కి చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి కి ఎన్నికైన క్రీడాకారులు డిసెంబర్ 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో జరుగే రాష్ట్ర క్రీడలలో పాల్గొంటారని కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువజన క్రీడాకారులు అభినందించారు.

హామీల అమలులో కేసీఆర్ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజలకు ఇచ్చిన హామీల ఆమాలలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని మాజీమంత్రి మోత్కుపలి .నరసింహులు అన్నారు.ఆలేరు మండలం కొలంపాక గ్రామంలో, పురపాలక సంఘం సాయి గూడెంలలో బీర్ల ఐలయ్య ను గెలిపించాలని కోరుతూ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ , నిరుద్యోగులకు ఉద్యోగలు ఇస్తానని మండి చేయి చూపించారని అన్నారు. టీడీపీ,సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి ఐలయ్య గెలిస్తే, ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో అగ్ర భాగాన నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్పి పి గంద మల్లా.అశోక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కే. వెంకటేశ్వరరాజు, గాదె. సోమీరెడ్డి,తుంగ. కుమార్, డాక్టర్. రమేష్,పిక్క. శ్రీనివాసు, జగతయ్య యాదవ్,ఆంజనేయులు. శివకుమార్ కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.